RNI NO : APTEL/2013/54450

# నగరనిజం

అక్షరనిజం నగరనిజం

తెలుగు దిన పత్రిక

www.nagaranijam.com

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 358 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 17 సోమవారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

## బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

# తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




హైదరాబాద్ / నగరనిజం : ఆదివారం జరిగిన బహిరంగ సభలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రజలు ప్రతిపక్ష హోదా కల్పించిన వెంటనే కేసీఆర్ ఫాం హౌస్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్ రావు ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్నారని, కానీ అసలు చర్చకు కేసీఆర్ సిద్ధంగా లేరని విమర్శించారు. ఆయనను బహిరంగంగా ప్రాజెక్టులపై చర్చకు సవాల్ విసిరారు.

### బీఆర్ఎస్ పాలనలో అప్పుల భారం

రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులను తాము ప్రతి నెలా రూ.6,500 కోట్ల చొప్పున తీర్చాల్సి వస్తోందని అన్నారు. ఉచిత కరెంట్ పేరిట బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు రూ.40 వేల కోట్ల బకాయిలను పెండింగ్‌లో





పెట్టిందని ఆరోపించారు. విద్యుత్ శాఖ, సింగరేణి సంస్థలకు కూడా భారీగా బకాయిలు ఉన్నాయని తెలిపారు.

### ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

తమ ప్రభుత్వం ఎంతటా ఆర్థిక సమస్యలు ఎదుర్కొన్నా సంక్షేమ పథకాలకు వెనకడుగు వేయబోమని స్పష్టం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు ఉచిత కరెంట్, రూ.500కే గ్యాస్ సిలిండర్, రైతులకు రూ.20 వేల కోట్ల రుణమాఫీ, రైతుభరోసా కింద రూ.7,620 కోట్లు అందజేశామని వెల్లడించారు. అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే 55,000 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని వివరించారు.

### కాళేశ్వరం ప్రాజెక్టుపై విమర్శలు

రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.1 లక్ష కోట్లు ఖర్చు పెట్టి, మూడు సంవత్సరాలకే అది పూర్తిగా దెబ్బతిందని విమర్శించారు. ఈ ప్రాజెక్టును 'కూలేశ్వరం' ప్రాజెక్టుగా అభివర్ణించారు. కాంగ్రెస్ హయాంలో కట్టిన జూరాల, బీమా, నెట్టంపాడు, దేవాదుల, ఇందిరా సాగర్ వంటి ప్రాజెక్టులే ప్రస్తుతం రైతులకు ఉపయోగపడుతున్నాయన్నారు.

### వరంగల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

హైదరాబాద్‌తో పోటీ పడేలా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఇప్పటికే రూ.6,500 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మామునూరు ఎయిర్‌పోర్టును అభివృద్ధి చేయడం సహా, వరంగల్‌కు ఔటర్ రింగురోడ్డు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టినట్లు చెప్పారు.

### సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు

అంతేగాక, స్టేషన్‌ఘన్‌పూర్‌కు రూ.800 కోట్లు మంజూరు చేసి హామీ నెరవేర్చినట్లు సీఎం తెలిపారు. వంద పడకల ఆస్పత్రి, ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్, ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. కేసీఆర్ హయాంలో అప్పులు చేసి రాష్ట్రాన్ని భారం మిగిల్చారని, కాని తాము అందరి సలహాలు తీసుకుంటూ రాష్ట్ర ఆదాయాన్ని సద్వినియోగం చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, ఎంపీలు కడియం కావ్య, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






## తమిళనాడులో లిక్కర్ కుంభకోణంలో డీఎంకే నాయకులు

### కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి



హైదరాబాద్ / నగరనిజం : కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తమిళనాడులో లిక్కర్ కుంభకోణంలో డీఎంకే నాయకుల ప్రమేయాన్ని తీవ్రంగా విమర్శించారు. కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దోపిడీ చేసిన డీఎంకే నాయకులు, ఆ వివాదం నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి, డీఎంకే పార్టీ అధినేత మరియు తమిళనాడు సీఎం స్టాలిన్ గత రెండు నెలలుగా కేంద్ర ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మోదీ ప్రభుత్వం దక్షిణ భారతదేశానికి అన్యాయం చేసేందుకు కుట్ర చేస్తోందంటూ తప్పుడు ప్రచారం నిర్వహిస్తున్నారని ఆయన ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా దక్షిణ భారతదేశ ప్రముఖులతో సమావేశం నిర్వహిస్తామంటూ స్టాలిన్ ప్రకటించడం పూర్తిగా రాజకీయ ప్రేరేపిత చర్య అని కిషన్ రెడ్డి అన్నారు. ఇది ప్రజల దృష్టిని డీఎంకే అవినీతి మరియు పాలనా వైఫల్యాల నుంచి మరల్చే ప్రయత్నమని ఆయన పేర్కొన్నారు.నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ మరియు డీలిమిటేషన్ అంశాల్లో డీఎంకే, కాంగ్రెస్ ప్రదర్శిస్తున్న వైఖరి వారి అసలు స్వరూపాన్ని బయటపెడుతోందని విమర్శించారు. తమిళనాడులో వచ్చే ఆరు నెలల్లో జరగబోయే ఎన్నికల్లో డీఎంకే ఓడిపోవడం ఖాయమని, స్టాలిన్ కుటుంబ అవినీతి, దోపిడీ, నియంతృత్వ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని కిషన్ రెడ్డి తెలిపారు.ప్రధాని మోదీని, కేంద్ర ప్రభుత్వాన్ని, హిందీ భాషను, డీలిమిటేషన్‌ను భయాందోళన సృష్టించే అంశాలుగా చూపి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు డీఎంకే చేస్తున్నదని విమర్శించారు. నూతన జాతీయ విద్యా విధానం కొత్తదేం కాదని, 1986లో కాంగ్రెస్ హయాంలోనే డీఎంకే మిత్ర ప్రభుత్వం దీనిని ప్రవేశపెట్టినట్టు గుర్తుచేశారు. అప్పట్లో వ్యతిరేకించని డీఎంకే ఇప్పుడు దానిపై విమర్శలు చేయడం రాజకీయ ప్రయోజనాల కోసమేనని అన్నారు.త్రిభాషా సిద్ధాంతం బ్రిటిష్ కాలంలోనే ప్రారంభమైనదని, నరేంద్ర మోదీ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టలేదని కిషన్ రెడ్డి వివరించారు. స్వతంత్ర భారత మొదటి గవర్నర్ జనరల్ సీ రాజగోపాలాచారి ఆలోచనల ఆధారంగా త్రిభాషా సిద్ధాంతం అభివృద్ధి చెందిందని, 1968లో కాంగ్రెస్ హయాంలో కొఠారీ కమిషన్ ద్వారా మరింత బలపడిందని చెప్పారు. మోదీ ప్రధానిగా అయ్యాక ఏ రాష్ట్రంపైనా హిందీని బలవంతంగా రుద్దలేదని ఆయన స్పష్టం చేశారు.తమిళనాడులో ప్రజలు డీఎంకే ప్రభుత్వ అవినీతిని అర్థం చేసుకుని త్వరలోనే మార్పుకు సిద్ధంగా ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తెలివిగా ఓటు వేస్తారని కిషన్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.

## స్పేస్‌ఎక్స్, నాసా క్రూ మిషన్ ఐఎస్ఎస్‌తో విజయవంతంగా అనుసంధానం

వాషింగ్టన్: అమెరికా ప్రైవేట్ అంతరిక్ష సంస్థ స్పేస్‌ఎక్స్, నాసా సంయుక్తంగా ప్రయోగించిన క్రూ మిషన్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)తో విజయవంతంగా అనుసంధానమైంది. భారత కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం 9:40 గంటలకు ఈ అనుసంధానం పూర్తయినట్లు నాసా ప్రకటించింది. ఈ సందర్భంగా స్పేస్‌ఎక్స్ సంస్థ తమ అధికారిక ఖాతా ద్వారా ఈ అనుసంధాన ప్రక్రియకు సంబంధించిన వీడియోను విడుదల చేసింది. ఆ వీడియోలో ఐఎస్ఎస్‌లో ఉన్న సిబ్బంది, కొత్తగా చేరిన నలుగురు వ్యోమగాములకు స్వాగతం పలికిన దృశ్యాలు కనిపించాయి. దాదాపు తొమ్మిది నెలలుగా ఐఎస్ఎస్‌లో ఉన్న భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, ఆమె సహచరుడు బుచ్ విల్మర్‌లు ఈ నెల 19న భూమికి తిరిగి వచ్చే అవకాశముందని నాసా తెలిపింది. ఈ ప్రయాణం కోసం అన్ని ఏర్పాట్లు ఇప్పటికే



పూర్తయ్యాయని అధికారులు వెల్లడించారు. స్పేస్‌ఎక్స్, నాసా కలిసి చేపట్టిన ఈ మిషన్ మరోసారి అంతరిక్ష పరిశోధనలో విశేషమైన ముందడుగు వేసినట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది

### మాజీ మంత్రి హరీశ్ రావు



హైదరాబాద్ / నగరనిజం :కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతోనే కృష్ణా జలాలు ఆంధ్రప్రదేశ్‌కు తరలిపోతున్నాయని, రాష్ట్రానికి కేటాయించిన 24 శాతం వాటాను వాడుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు.

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.అసెంబ్లీలో బీఆర్ఎస్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విమర్శలకు హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. నీటి కేటాయింపుల్లో జరిగిన అన్యాయానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని, సరైన ప్రాజెక్టులను నిర్మించకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విజన్ కలిగిన నాయకుడు కాబట్టే, కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా కోసం అప్పటి ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులను కలిసినట్లు గుర్తు చేశారు. అంతేకాకుండా, ఈ హక్కు సాధించేందుకు సుప్రీం కోర్టు వరకు వెళ్లారని తెలిపారు.నీటి పంపకాల విషయంలో రాష్ట్రానికి అన్యాయం జరగడానికి కారణం ఆదిత్యనాథ్ దాస్ అని, అలాంటి వ్యక్తిని సీఎం రేవంత్ రెడ్డి తన సలహాదారుగా ఎలా నియమించుకున్నారని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుపై పోరాడిన ఏకైక కాంగ్రెస్ నేత పీ. జనార్ధన్ రెడ్డి (పీజేఆర్) మాత్రమేనని అన్నారు. ఈ ఏడాది కృష్ణా నదిలో 24 శాతం వాటాను వినియోగించుకోలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని దుయ్యబట్టారు.హరీశ్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. గతంలో కేసీఆర్‌ని కాల్చిపారేయాలని, ప్రగతి భవన్‌ను పేల్చివేయాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను గుర్తుచేశారు. ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయకపోయినా, ఆయనను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం అన్యాయమని అన్నారు.తాము అధికారంలో ఉన్నప్పుడు సీతక్క, భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఫార్మాసిటీ ప్రాంతంలో పాదయాత్రలు నిర్వహించి, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే భూములను భూస్వాములకు తిరిగి ఇస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తుచేశారు. కానీ, అధికారంలోకి వచ్చిన తర్వాత భూములను తిరిగి ఇవ్వకపోగా, మరో 15,000 ఎకరాలను సేకరించేందుకు నోటిఫికేషన్లు జారీ చేస్తున్నారని విమర్శించారు.రేవంత్ రెడ్డి కేసీఆర్‌ను ఉద్దేశించి చేసిన 'మార్చురీ' వ్యాఖ్యలపై హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. 24 గంటల్లోనే సీఎం రేవంత్ రెడ్డి తన మాట మార్చారని, రుణమాఫీ అంశంలో ఆయన ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఎక్కడైనా సంపూర్ణ రుణమాఫీ జరిగితే తాను ముక్కు నేలకు రాస్తానని, లేదంటే రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ముక్కు నేలకి రాసి క్షమాపణ చెప్పాలంటూ సవాల్ విసిరారు.హరీశ్ రావు మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి పతనం ప్రారంభమైందని, రెండోసారి అధికారం పొందే అవకాశం లేదని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు ఇందుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. అలాగే, రేవంత్ రెడ్డి బీజేపీతో కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఆయన అసెంబ్లీలో చేసిన ప్రసంగం చూస్తే, మోదీ మెప్పు పొందేందుకు మాట్లాడినట్టుగా కనిపిస్తోందని అన్నారు.మహిళలకు ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి మరచిపోయారని, ఆయన పాలనలో మహిళలు ప్రభుత్వం మీద నమ్మకం కోల్పోయారని హరీశ్ రావు ఆరోపించారు. ఉద్యోగ నియామకాలపై అసెంబ్లీలో చర్చకు తాను సిద్ధమని ప్రకటించారు. కాంగ్రెస్ పాలనలో 'నేను రాను బిడ్డో..' అంటూ ప్రభుత్వ దవాఖానల పరిస్థితిపై ప్రజల్లో అసంతృప్తి పెరిగిందని పేర్కొన్నారు.అలాగే, ఆర్టీసీని ప్రైవేటీకరించే కుట్రలో రేవంత్ రెడ్డి ఉన్నారని విమర్శించారు. సీఎం హోదాలో ఉండి దాడులు చేయిస్తానని ప్రకటించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రూ. 4.17 లక్షల కోట్ల అప్పు చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఒకే ఏడాదిలోనే రూ. 1.58 లక్షల కోట్ల అప్పు చేసిందని హరీశ్ రావు ఆరోపించారు.

## తెలంగాణ అసెంబ్లీలో కీలక చర్చలు బిల్లులపై ప్రత్యేక సమాలోచనలు

-అసెంబ్లీలో ఇతర ముఖ్యమైన అంశాలు:
- మెస్-డైట్ ఛార్జీల పెంపు
- ట్రామా కేంద్రాల ఏర్పాటుపై చర్చ
- విదేశీ ఉపకార వేతనాల్లో జాప్యంపై సమీక్ష
- పర్యాటక రంగ ప్రోత్సాహంపై చర్చ
- ప్రభుత్వ వెబ్‌సైట్లలో జీవోలు, హెచ్‌ఎండీఏ భూముల తాకట్టు అంశాలు
- టీ ఫ్రైడ్ కింద రాయితీల అంశాలు

హైదరాబాద్: తెలంగాణ శాసనసభ, మండలిలో ఇవాళ మరియు రేపు కీలక బిల్లులపై ప్రత్యేక చర్చ జరగనుంది. సోమవారం ఉదయం 10 గంటలకు ప్రశ్నోత్తరాల ద్వారా శాసనసభ ప్రారంభం కానుంది. సుప్రీం కోర్టు మార్గదర్శకాల మేరకు ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక బిల్లు ప్రవేశపెట్టనుంది. అలాగే, బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో రిజర్వేషన్లను 42 శాతానికి పెంచేందుకు సంబంధిత బిల్లు, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై బిల్లు, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ బోర్డు ఏర్పాటుకు బిల్లుపై సభలో చర్చ జరగనుంది.ఇప్పటికే ఈ బిల్లులకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. శాసనసభలో మొత్తం 4 ముఖ్యమైన బిల్లులతో పాటు, తెలుగు వర్సిటీ చట్ట సవరణ బిల్లు కూడా చర్చకు రానుంది.



ప్రస్తుతం తెలంగాణలో బీసీలకు 29 శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. ఇందులో 25 శాతం బీసీలకు, 4 శాతం బీసీ–ఈ కింద ముస్లింలకు ఉన్నాయి. అయితే, బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచే లక్ష్యంతో ప్రభుత్వం సామాజిక, ఆర్థిక కులసర్వే నిర్వహించింది. అదనంగా, కాల్యాణమస్తు, ఇందిరమ్మ ఇళ్ల, సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్, ఫార్మాసిటీ భూసేకరణ, విత్తనోత్పత్తి, వరికి బోనస్, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, ధాన్యం సేకరణ, తమ్మిడిహట్టి ఆనకట్ట వంటి ప్రభుత్వ పథకాల అమలుపై మండలిలో చర్చ జరగనుంది. ఈ చర్చల ద్వారా రాష్ట్రాభివృద్ధికి అవసరమైన నిర్ణయాలు తీసుకోవడానికి మార్గం సుగమం కానుంది.

# నిలువు రాళ్ల కట్టడం అద్భుతం

- తెలంగాణ రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- నిలువు రాళ్ళ ప్రాంతాన్ని సందర్శించిన మంత్రి జూపల్లి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి





నారాయణపేట, మార్చు 16, ( నగర నిజం ): తెలంగాణ రాష్ట్ర పర్యాటక కేంద్రాల అభివృద్ధి లో భాగంగా నేడు మక్తల్ నియోజకవర్గం కృష్ణా మండలం ముడుమాల్ గ్రామ శివారులో,నదీ పరీవాహక ప్రాంతంలో అత్యంత ప్రాచుర్యం పొందిన బృహత్ శిలాయుగా నిలువు రాళ్ళ కట్టడముల ప్రాంతాన్ని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి వర్యులు గౌరవ శ్రీ జూపల్లి కృష్ణారావు గారు, మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు గౌ"శ్రీ డా"వాకిటి శ్రీహరి అనంతరం డెక్కన్ హెరిటేజ్ ట్రస్ట్ ప్రతినిదులు వేద కుమార్ మరియు సభ్యులు నిలువు రాళ్ళ కట్టదముల వివరాలను, విశిష్ఠతను గౌరవ మంత్రి వర్యులకు,గౌరవ ఎమ్మెల్యే గారికి,గౌరవ జిల్లా కలెక్టర్ మరియు గౌరవ ఎస్పీ గారికి వివరించారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రదేశాల గుర్తింపు సౌంస్థ యునెస్కో జాబితాల్లో నిలువు రాళ్ళ కట్టడము స్థానం పొందింది అని తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌరవ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ 3000 వేళ సంవత్సరాల కిందట నిర్మితమైన ఇంతటి చారిత్రాత్మక ప్రదేశం మా మక్తల్ నియోజకవర్గంలో ఉండటం మా యొక్క అదృష్టమని ఇలాంటి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచాలని అందుకు గాను సరైన రోడ్డు వ్యవస్థ ఏర్పాటు చేయాలని గౌరవ మంత్రి గారికి కోరడం జరిగింది. తరువాత గౌరవ మంత్రి గారు మాట్లాడుతూ ఇలాటి చారిత్రాత్మక కట్టడం మన తెలంగాణలో ఉండటం ఇలాంటి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని,సరైన రోడ్డు వ్యవస్థ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సంబంధిత అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శక్తి ఫౌండేషన్ ఏర్పాటు అభినందనీయం

- శక్తి ఫౌండేషన్ సేవలకు ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తాం
- శక్తి" ఫౌండేషన్" కు 10 వేల విరాళం అందజేసిన పేట జిల్లా
- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



నారాయణపేట, మార్చు 16, ( నగరం నిజం ):ఆపదలో ఉన్న వారి ఆరోగ్యం కోసం ఉచితంగా రక్త సరఫరా చేయడానికి శక్తి ఫౌండేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు (బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి) బొడిగెలి లి శ్రీనివాస్ అన్నారు.ఆదివారం ఉట్కూర్ మండల కేంద్రంలో ప్రారంభించిన శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శివ ప్రసాద్ రెడ్డికి బీఎస్పీ తరఫున 10 వేల విరాళం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మనుషుల ప్రాణాపాయస్థితిలో ఉన్నప్పుడు ఉచితంగా రక్తం పంపిణీ చేసి రోగుల ప్రాణాలు కాపాడడం గొప్ప విషయమన్నారు.సమాజసేవ కోసం ఏర్పాటైన ఫౌండేషన్ సేవలు మరింత విస్తరించడానికి పార్టీ తరపున ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షులు గౌతం,జోగిని వ్యతిరేక పోరాట కమిటీ రాష్ట్ర కన్వీనర్ హాజమ్మ, బీఎస్పీ నాయకులు అజయ్,వెంటన్న ముదిరాజ్,ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధన్వాడలో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలు దగ్ధం



నారాయణ పేట మార్చ్ 16, (నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో టిపిసిసి పిలుపు మేరకు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ఆదేశానుసారం కేటీఆర్ మరియు బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ల దిష్టిబొమ్మల ను ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావాలి నరహరి ఆధ్వర్యం లో దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలాగే బిఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల మొన్న అసెంబ్లీలో స్పీకర్ శ్రీ ప్రసాద్ కుమార్ గారి పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిగారు ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారు. అలాగే గతంలో ఎమ్మెల్యే సంపత్ కుమార్ గారిని అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారు,లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమార్ గారు తెలంగాణకు వచ్చి కేసీఆర్ గారి అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వలేదు.,నేరెళ్లకు వెళితే అరెస్ట్ చేశారు.దళిత ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేశారు.ఇలా అనేక రకాలుగా దళితులను మోసం చేశారు.ఇట్టి కార్యక్రమంలో ధన్వాడ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జట్రం లక్ష్మయ్య గౌడ్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మక్తల్ బిఆర్ఎస్ నాయకులు

- శాలువాలతో ఘన సన్మానం
- మక్తల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరసింహా గౌడ్



నారాయణపేట,మార్చు 16, ( నగర నిజం ):తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు ను పురస్కరించుకొని మహబూబ్నగర్ పట్టణంలో వారిని కలిసి శాలువాలు,పూలమాల బొకేలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు కే. శ్రీనివాసులు గుప్తా, మాజీ సర్పంచ్ కొత్త కాపు గోవర్ధన్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు అశోక్ కుమార్ గౌడ్ బండారు ఆనంద్ ఎలిగండ్ల బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగదీశ్వర్ రెడ్డి, కేటీఆర్ ల దిష్టిబొమ్మల దగ్ధం





**నారాయణ పేట,మార్చి 16 (నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ఆదివారం ఇంద్ర గాంధీ చౌరస్తాలో మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల గొడ్డి వీరన్న ఆధ్వర్యం లో ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, కేటీఆర్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లగుంది వీరన్న మాట్లాడుతూ హలో స్పీకర్ శ్రీ ప్రసాద్ కుమార్ గారి పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి గారు ఏక వంచ%శీ% తో మాట్లాడి సభ మర్యాదను మంటగలిపారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గొల్ల కృష్ణయ్య, మండల నాయకులు అంజిల్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, సీమ గోపాల్, నాయకులు సూర్య ప్రకాష్, ఎల్ రాములు, రాఘవేంద్ర, గోవర్ధన్, చిన్నయ్య, రాకుండా గ్రామ మాజీ సర్పంచ్ రాజు, ఇబ్రహీంపట్నం బంగారు శ్రీనివాసులు, దామోదర్ రెడ్డి, రాజారెడ్డి, రెడ్డి, గాజుల మహమ్మద్, సత్తన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.**

# డీకే అరుణమ్మకు భద్రత పెంచాలి



- బీజేవైఎం రాష్ట్ర నాయకులు ప్రవీణ్ రెడ్డి

**నారాయణపేట,మార్చి 16, ( నగర నిజం):అర్ధరాత్రి ఒక ఆగంతకుడు పాలమూరు ఎంపీ అరుణమ్మ ఇంట్లో చొరబడడం పట్ల రాష్ట్రంలో ప్రస్తుత శాంతిభద్రతలు ఏవిదంగా ఉన్నాయో అర్థమవుతుంది అని, నిందితుడిని త్వరగా అరెస్ట్ చేసి దీనిలో దాగి ఉన్న కుట్రకోణాన్ని విచారణ చేయాలనీ అలాగే అరుణమ్మ గారికి భద్రతను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేవైఎం రాష్ట్ర నాయకులు ప్రవీణ్ రెడ్డి హెచ్చరించారు.**

# మెదక్‌లో కోన్న సాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహారదీక్షలు



(హావేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి) మార్చి 16. మెదక్ జిల్లా కేంద్రంలో కోనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహారదీక్షలు వర్గీకరణ అమలు కోసం మాదిగ ఉద్యోగస్తులు పోరాటంలో ముందు ఉండాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వర్గీకరణ అమలు చేయకుండా గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 ఉద్యోగ నియమకాలు చేపడితే మాదిగలు తీవ్రంగా నష్టపోతారని మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదిగ అన్నారు. మాదిగ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న నేపథ్యంలో నాయకులు మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ కోసం మాదిగలు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో చేసిన పోరాటం ఉద్యోగాల కోసం అని అలాంటిది వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగ నియామకాలు చేపడితే మాదిగలకు ఏం న్యాయం జరుగుతుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఒక్క గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 గ్రూప్ 4 నియామకాలు జరగాలంటే పదేళ్ల పాటు సమయం పడుతుందని అలాంటిది ఇప్పుడు ప్రభుత్వం చేపడుతున్న గ్రూప్ 1 , 2 , 3 ఉద్యోగ నియమకాలు మళ్లీ నోటిఫికేషన్ రావాలంటే మరో పదేళ్లు పడుతుందని మళ్లీ పదేళ్లపాటు మాదిగ మాదిగ ఉప కులాల నిరుద్యోగులు. నష్టపోవాల్సి వస్తుందని ఇది ముమ్మాటికి మాదిగలకు ప్రభుత్వం తీవ్ర నష్టం చేస్తుందని దీనిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరొకసారి మంచి మనసుతో అర్థం చేసుకొని గ్రూప్ 1 , 2 , 3 నియామకాలలో వర్గీకరణ అమలు చేసి మాదిగలకు రావాల్సిన ఉద్యోగాలు వచ్చేలా చూడాలని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే మొన్న ప్రభుత్వం వర్గీకరణ లేకుండా డీఎస్సీ నియామకాలు చేపట్టడం కారణం వల్ల మాదిగలకు 11 వందల ఉద్యోగాలు రావలసి ఉండగా వర్గీకరణ లేకుండా డీఎస్సీ నియామకాలు చెప్పడం వల్ల మాదిగలకు కేవలం 300 నుంచి 400 వరకు మాత్రమే ఉద్యోగాలు వచ్చి దాదాపు 700 ఉద్యోగాలు మాదిగలు నష్టపోయారని దయచేసి ఇలాంటి చర్యలు ప్రభుత్వం మానుకొని మాదిగల పక్షాన నిలబడి న్యాయం చేయాలని కోరడం జరిగింది. గ్రూప్ 1 నియామకాల్లో వర్గీకరణ అమలు జరిగితే మాదిగలకు 50 నుండి 60 ఉద్యోగాలు వస్తాయని వర్గీకరణ లేకపోతే మళ్లీ ఈ ఉద్యోగాల్లో కూడా మాదిగలు నష్టపోతారని మల్ల మాదిగలు ఉన్నతస్థాయి ఉద్యోగలలో ఉండారని ఆవేదన వ్యక్తం చేశారు. కనుక మాదిగలు అంతా ఏకతాటిపైకి వచ్చి నూతనఈ ఉద్యోగ నియామకాల్లోనే వర్గీకరణ అమలు చేసుకునే మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటానికి సిద్ధపడి ప్రభుత్వం పైన ఒత్తిడి తేవాలని మాదిగలకు పిలుపునిచ్చారు. మెదక్ మండల అధ్యక్షులు చెవిటి గట్టయ్య ఉపాధ్యక్షులు యాదగిరి మెదక్ పట్టణ నాయకులు ప్రభాకర్ ప్రవీణ్ దేవేందర్ ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు సంపత్ కుమార్ నాగరాజు, మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భాస్కర విద్యా సంస్థల్లో ఘనంగా 25వ వార్షికోత్సవం ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ ఎడ్యూకేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఏ. నరేంద్రకుమార్.



మొయినాబాద్,16(నగర నిజం): విద్యార్థులు విద్యతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని అప్పుడే మంచి విజ్ఞానంలో ఉన్నత విద్యలో ముందుకు వెళతారని తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఏ.నరేంద్రకుమార్ పేర్కొన్నారు. శనివారం రాత్రి మున్సిపల్ పరిధిలోని ఎన్నెపల్లి సమీపంలో గల భాస్కర విద్యా సంస్థల్లో 25వ వార్షికోత్సవాన్ని విద్యా సంస్థల కార్యదర్శి కృష్ణారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఏ. నరేంద్రకుమార్తో పాటు తెలంగాణ ఆంటి ఆర్కోటిక్స్ బ్యూరో ఐపీఎస్ అధికారి రూపేష్, ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల కమాండ్ ఇంటిలిజెన్స్ అధికారి మనోజ్ కూనసింగ్లు పాల్గొని జ్యోతి ప్రజ్వాలన చేసి సిల్వర్ "జ్లీ వార్షికోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేంద్రకుమార్ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండడానికి మంచి ఆహారం తీసుకున్నప్పుడే ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోగలుగుతామని సూచించారు. ఇందుకు గాను స్వచ్ఛమైన పౌష్టికాహారం, సరిపడా నిద్ర, వ్యాయామం ఎంతో అవసరం అని తెలిపారు. ఉన్నత విద్యలో పట్టుదల, కృషి ఉంటే మీ భవిష్యత్తుకు బంగారు బీటలు వేసుకుంటారని తెలిపారు. ఉన్నత స్థాయిలో మిమల్ని చూడడానికి తల్లిదండ్రులు శ్రమిస్తున్న కష్టం ఎంతో విలువైందని వారి త్యాగ సమయాన్ని విద్యార్థులు నిరూపించాలని తెలిపారు. జేబీ విద్యా సంస్థల్లో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించడడం అభినందించారు. అనంతరం ఐపీఎస్ అధికారి సి.హెచ్.రూపేష్, ఆయా రాష్ట్రాల కమాండింగ్ అధికారి మేజర్ కూనస్సింగ్లు మాట్లాడుతూ విద్యార్థులలో క్రమ శిక్షణ ఎంతో అవసరం అన్నారు. తల్లిదండ్రులతో పాటు గురువులను గౌరవించినప్పుడే మీలో మంచి ఆలోచన శక్తి పెరుగుతుందని సూచించారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులందరూ మునుముందు మంచి భవిష్యత్తులో ఉంటూ ఇతరులకు సహాయపడేలా కృషి చేయాలని పేర్కొన్నారు. జేబీ గ్రూప్ విద్యా సంస్థల్లో అన్ని విధాల కళాశాలలు ఉండడం అభినందనీయమని అన్నారు. అనంతరం విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి కృష్ణారావు, బిఎంసీ డైరెక్టర్ దీపిక, ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ కృష్ణమాచారి, శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి



మార్చు 16,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం బస్వాయిపల్లి గ్రామానికి చెందిన కుర్వ కొమ్మూరు యశోద,మల్లప్ప దంపతుల కుమారుడు శివకుమార్,సుజాత వివాహం ఆదివారం జరిగింది.ఈ వివాహ వేడుకలో పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించిన దేవరకద్ర ఎమ్మెల్యే సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి.ఎమ్మెల్యే సతీమణికి స్వాగతం పలికిన బస్వాయిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు.

# నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా వత్తుల నారాయణ



మహేశ్వరం మార్చ్ 16 (నగరనిజం) :రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా వత్తుల నారాయణ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కేఎల్ ఆర్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడ్డ వారికి కచ్చితంగా గుర్తింపు లభిస్తుందని ఆయన తెలిపారు. పార్టీ పటిష్టత కోసం పని చేయాలని ఆయన సూచించారు. తనకు పదవి రావడానికి సహకరించిన ఇన్చార్జి కేఎల్ఆర్ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం దేప భాస్కర్ రెడ్డి తదితరులకు వత్తుల నారాయణ ధన్యవాదాలు తెలిపుతు పార్టీ బలోపేతానికి తను నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మాజీ జెడ్పిటిసి ఏనుగు జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నగరనిజం

17 సోమవారం,మార్చి,2025

# శంషాబాద్‌లో డంపింగ్ యార్డుగా మారిన ఫిరంగి నాలా

- చీకటి పడితే చాలు ఫిరంగి నాలాను చెత్తతో నింపేస్తున్న మధురానగర్ అద్దె వాసులు
- చెత్త డంపింగ్ తో దోమలకు ఆవాసంగా మారిన ఫిరంగి నాలా
- దోమలతో ప్రజల అవస్థలు
- చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు







రాజేంద్రనగర్, మార్చి 16(నగరనిజం ప్రతినిధి): ఒకనాడు రైతులకు తాగు, సాగునీటి నీ అందించిన ఫిరంగి నాలా నేడు చెత్త డంపింగ్ కేంద్రంగా మారిందా....? అధికారుల అలసత్వం... అద్దే వాసుల పుణ్యమా అని ఫిరంగి నాలా దోమలకు ఆవాసంగా మారిందా....? అంటే అవుననే సమాధానం వస్తోంది. పట్టించుకోవాల్సినఅధికార యంత్రాంగం ప్రేక్షక పాత్ర వహిస్తుండడంతో అద్దె కొంపల్లో నివసిస్తున్న జనం చారిత్రక ఫిరంగి నాలాను డంపింగ్ యార్డ్ గా మార్చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.... రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మీదుగా గల చారిత్రక ఫిరంగి నాలా నేడు మురికి కూపంగా తయారయింది.పట్టించుకోవాల్సిన అధికార యంత్రాంగం కుంభకర్ణ నిద్రలో జోగుతుండడంతో ఫిరంగి నాలా దోమలకు ఆవాసంగా మారింది. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రాన్ని క్లీన్, అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చెత్త సేకరణకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు జనం కాలనీల్లో ఎక్కడపడితే అక్కడ చెత్తను విసిరేయకుండా చెత్త సేకరణ యంత్రాంగాన్ని నియమించింది. చెత్తను సేకరించడానికి తడి చెత్త, పొడి చెత్త పేరుతో ప్రతి ఇంటికి చెత్త సేకరణ బుట్టలను పంపిణీ చేశారు.ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల తో పాటు గ్రామపంచాయతీల వారిగా చెత్తను సేకరించే సిబ్బంది ప్రతిరోజు గ్రామ గ్రామాన, వీధి వీధినా వాహనాలతో సంచరిస్తూ ప్రజల నుండి చెత్తను సేకరించడం మొదలుపెట్టారు. ఈ తరుణంలో ఎక్కడైనా వీధుల్లో జనం చెత్తను విసిరేస్తే వారికి జరిమానా విధించాలని ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని ఆదేశించింది.దీంతో జనం నిత్యం చెత్తను చెత్త బండి లో వేయడం అలవాటుగా మార్చుకున్నారు. అయితే రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అధికారుల నిర్లక్ష్య వైఖరిని ఆసరాగా చేసుకొని అద్దె కొంపల్లో నివసిస్తున్న జనం చెలరేగిపోతున్నారు. ప్రతినెలా కిరాయి దారుల నుండి ముక్కు పిండి అద్దెను వసూలు చేస్తున్న ఇంటి యజమానులు.... చెత్తను మాత్రం వీధుల్లో పారేయిస్తున్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి మధురానగర్ కాలనీ లో అద్దె కొంపల్లో నివసించే చాలామంది....చీకటి పడితే చాలు చెత్తబుట్టలతో బయలుదేరి ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే చాలు అక్కడ చెత్తను విసిరేసి జారుకుంటున్నారు. ఈ మేరకు మధురానగర్ కాలనీ మీదుగా గల ఫిరంగి నాలా ను చెత్త డంపింగ్ యార్డ్ గా మార్చేశారు. రాత్రి 8 దాటిందంటే చాలు అద్దె కొంపల్లో నివసించేవారు చెత్తను కుప్పలు తెప్పలుగా తెచ్చి ఫిరంగి నాలా లో డంప్ చేస్తున్నారు. చీకటి పడ్డాక మధురానగర్ స్ట్రీట్ నెంబర్ 14 లోకి చెత్తబుట్టలతో వస్తున్న అద్దె వాసులు.... దర్జాగా ఫిరంగి నాలా లో చెత్తను డంప్ చేసి జారుకుంటున్నారు. అదేమిటని కాలనీవాసులు ప్రశ్నిస్తే.... ఇక్కడ చెత్త వేయొద్దా అంటూ అమాయకంగా ప్రశ్నిస్తున్నారు.దీంతో ఒకప్పుడు రైతులకు తాగు, సాగు నీటిని అందించిన ఫిరంగి నాలా నేడు మురికి కూపంగా.... అన్నింటికీ మించి చెత్త డంపింగ్ యార్డ్ గా మారిపోయింది. కుప్పలు తెప్పలుగా చెత్త పేరుకుపోవడంతో ఫిరంగి నాలా ను దోమలు తమ ఆవాసంగా మార్చుకున్నాయి. దీంతో శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మధురానగర్ కాలనీ తో పాటు ఆర్.బి నగర్ ప్రాంతాల్లో జనం దోమలతో సహవాసం చేయలేక నరకయాతన పడుతున్నారు.

### అధికారుల ప్రేక్షక పాత్ర....

వీధుల్లో ఎక్కడపడితే అక్కడ చెత్తను విసిరేసే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని జరిమానా విధించాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అధికార యంత్రాంగం ప్రేక్షక పాత్ర వహిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అద్దె కొంపల్లో నివాసముంటున్న చాలామంది చీకటి పడితి చాలు ఫిరంగి నాలాను చెత్త డంపింగ్ కేంద్రంగా మార్చేస్తున్నప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఫిరంగి నాలాను చెత్త డంపింగ్ కేంద్రంగా మారుస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని శంషాబాద్ ప్రజలు కోరుతున్నారు.

# కొత్వాల్ గూడ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా గంధం రవీందర్ ముదిరాజ్

- నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్న ముదిరాజులు
- ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన వెంకటాపురం పూర్ణచంద్ర ముదిరాజ్





రాజేంద్రనగర్, మార్చి 16(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్ గూడ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా గంధం రవీందర్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం నాడు కొత్వాల్ గూడ కట్ట మైసమ్మ ఆలయం వద్ద ముదిరాజ్ సంఘ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల్ గూడ గ్రామానికి ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గంధం రవీందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా వెంకటాపురం పూర్ణచంద్ర ముదిరాజ్, గంధం సిద్ధులు ముదిరాజ్ ఎన్నికయ్యారు. అదేవిధంగా సంఘం ప్రధాన కార్యదర్శిగా వై ఆంజనేయులు ముదిరాజ్, సహాయ కార్యదర్శులుగా గంధం యాదగిరి ముదిరాజ్, షాబాద్ రవి ముదిరాజ్, కోశాధికారిగా గంధం మైపాల్ ముదిరాజ్ ఎన్నికయ్యారు.

### నూతన కమిటీని ఘనంగా సన్మానించిన ముదిరాజ్ సంఘం నేతలు

కొత్వాల్ గూడ గ్రామానికి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన గంధం రవీందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు వెంకటాపురం పూర్ణచంద్ర ముదిరాజ్, గంధం సిద్ధులు ముదిరాజ్ తో పాటు కమిటీ సభ్యులను ముదిరాజ్ సంఘం నేతలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

### యూత్ అధ్యక్షుడిగా వైస్ శ్రీకాంత్ ముదిరాజ్ ఎన్నిక

కొత్వాల్ గూడ ముదిరాజ్ సంఘం యూత్ అధ్యక్షుడిగా వై శ్రీకాంత్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. అదేవిధంగా యూత్ సభ్యులుగా వై నాగేజ్ ముదిరాజ్, జి సందీప్ ముదిరాజ్, వి వరుణ్ ముదిరాజ్, వై హరీష్ ముదిరాజ్, జి రవి ముదిరాజ్, ఎస్ శ్రీను ముదిరాజ్ ఎన్నికయ్యారు.


### ముదిరాజుల సంక్షేమమే ధ్యేయం - నూతన కార్యవర్గం ప్రకటన

కొత్వాల్ గూడ గ్రామంలో ముదిరాజుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తామని నూతన కమిటీ నేతలు ప్రకటించారు. సంఘ సభ్యుల సహకారంతో ముదిరాజుల సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేస్తామని అధ్యక్షుడు రవీందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు వెంకటాపురం పూర్ణచంద్ర ముదిరాజ్, గంధం సిద్ధులు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి వై ఆంజనేయులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల్ గూడ ముదిరాజ్ సంఘం సీనియర్ నేతలు సిద్ధాంతి కృష్ణ ముదిరాజ్, పెద్దింటి బాబు ముదిరాజ్, జి శ్రీశైలం ముదిరాజ్, జి శ్రీనివాస్ ముదిరాజ్, వై అశోక్ ముదిరాజ్, యాదగిరి ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, ఎస్ గణేష్ ముదిరాజ్, ఎస్ రమేష్ ముదిరాజ్ తదితర ముదిరాజ్ సంఘం నేతలు పాల్గొన్నారు.



# రంజాన్ ఐకమత్యానికి ప్రతీక - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ -

- శంషాబాద్ లో మాజీ కౌన్సిలర్ మహమ్మద్ జహంగీర్ ఖాన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు
- ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కాంగ్రెస్ నేతలు గణేష్ గుప్తా, కొలన్ మహేందర్ రెడ్డి





రాజేంద్రనగర్, మార్చి 16(నగరనిజం ప్రతినిధి):రంజాన్ పండుగ ఐకమత్యానికి ప్రతీక వంటిదని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా హిందువులు ముస్లింలు సోదర భావంతో మెలగాలని ఆయన పిలుపునిచ్చారు. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం నాడు శంషాబాద్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మహమ్మద్ జహంగీర్ ఖాన్ ఆధ్వర్యంలో అక్బర్ కాలనీలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఆయన రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం ముస్లిం సోదరులకు పవిత్ర మాసమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతం లో అనాధిగా హిందూ, ముస్లిం మతసామరస్యంతో మెలుగుతూ సోదర భావాన్ని చాటుకుంటున్నారని ప్రకాష్ గౌడ్ ప్రశంసించారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ప్రజలంతా మత సామరస్యంతో మెలగాలని ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన మాజీ కౌన్సిలర్ మహమ్మద్ జహంగీర్ ఖాన్, యూత్ నాయకుడు మహమ్మద్ ఇర్ఫాన్ ఖాన్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు ఇఫ్తార్ విందుకు హాజరైన కాంగ్రెస్ నేతలను మాజీ కౌన్సిలర్ జహంగీర్ ఖాన్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గణేష్ గుప్తా, మహేందర్ రెడ్డి, దూడల వెంకటేష్ గౌడ్, అంజద్ భాయ్, మేకల వెంకటేష్ ముదిరాజ్, తోట రాములు ముదిరాజ్, వై కుమార్, మహమ్మద్ రఫీక్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.




# మండల కేంద్రంలో కేటీఆర్, జగదీశ్ రెడ్డిల దిష్టిబొమ్మలను దహనం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

- అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ పార్టీ అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు
- దళితులను గౌరవించని పార్టీ బిఆర్ఎస్
- దళిత స్పీకర్ ని అధ్యక్ష అని పిలవాల్సి వస్తుందని శాసనసభకు హాజరుకాని కేసీఆర్
- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్
- జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్
- సీనియర్ నాయకులు భూంపల్లి భీమ్ రావు



అక్బర్ పేట భూంపల్లి మండలం, మార్చి,16,(నగర నిజం): మండల కేంద్రంలోని అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ పై శాసనసభలో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా శాసనసభ్యుడు గుంతకల్ల జగదీశ్ రెడ్డి మరియు కేటీఆర్ దిష్టిబొమ్మలను అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని చౌరస్తాలో దహనం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, సీనియర్ నాయకులు భూంపల్లి భీమ్ రావు మాట్లాడుతూ శాసనసభలో అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ పై సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకల్ల జగదీశ్ రెడ్డి ఏకవచనంతో మాట్లాడుతూ ఆగౌరవపరిచి, శాసనసభ సంప్రదాయాలను తుంగలో తొక్కినందుకు, జగదీష్ రెడ్డికి మద్దతుగా నిలిచిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశామని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మొదటి నుండి దళిత వ్యతిరేక పార్టీ అని తెలిపారు. ఉద్యమ సమయంలో దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి మోసం చేసి కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యారని తెలిపారు. దళితులకు మూడు ఎకరాలు భూమి ఇస్తా అని చెప్పి మోసం చేసింది కెసిఆర్ అని తెలిపారు. ఉపముఖ్యమంత్రిగా ఉన్న తాటికొండ రాజయ్య గారిని అకారణంగా మంత్రివర్గం నుంచి తొలగించి దళితుల మీద ఉన్న అక్కసును చూపింది బిఆర్ఎస్ పార్టీ అని తెలిపారు.దళితుడైన శ్రీ గడ్డం ప్రసాద్ గారు శాసనసభ స్పీకర్ గా కాంగ్రెస్ పార్టీ నియమిస్తే అధ్యక్షా అని సంబోధించాల్సి వస్తుందని కెసిఆర్ శాసనసభ సమావేశాలకు హాజరు కావడం లేదని తెలిపారు. స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గుంతకల్ల జగదీశ్ రెడ్డి ని అసెంబ్లీ నుండి బహిష్కరించడమే కాకుండా అతని యొక్క సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్లు గుండా శంకర్, పోతారం అనసూయ ప్రతాప్, మండల పార్టీ ఉపాధ్యక్షులు ముత్తంగి భూమయ్య, మండల మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, కూడా వెల్లి డైరెక్టర్లు వేల్పుల యాదగిరి ముదిరాజ్, కడవెరుగు నాగరాజు, ఎనగంటి చంద్రం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూతురి చందు, దేవర మైపాల్ యాదవ్, తిప్పన బోయిన స్వామి, మధుగని వెంకట్ యాదవ్, జీడిపల్లి రమేష్, పోతార ముత్యాలు, రమ్య తదితరులు పాల్గొన్నారు

# జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షురాలు చిట్టెం సుచరిత

- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్యకర్తలు.



నారాయణపేట,మార్చి 16, ( నగర నిజం ): జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షురాలు శ్రీపతి చిట్టెం సుచరిత గారి జన్మదిన పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం హైదరాబాదులోని వారి నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహా గౌడ్ మాజీ సర్పంచ్ కొత్త కాపు గోవర్ధన్ రెడ్డి అశోక్ కుమార్ గౌడ్ బండారి ఆనందు ఎలిగండ్ల బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

# మజీద్ మామిడిపల్లి గ్రామంలో రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,



షాద్నగర్ ప్రతినిధి మార్చి 16 నగర నిజం నందిగామ మండలంలో ని మాజీద్ మామిడిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ ఉమాప్రవీన్ రెడ్డి మరియు మాజీ ఎంపిటిసి కట్న మాదవి రవిందర్ ఆధ్వర్యంలో మజీద్ మామిడిపల్లి గ్రామం లోని మజీద్ లో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సి నాగరకుంట నవీన్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%ొ% రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఉండే ముస్లీం సోదరుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్లు షఫీ,సత్యనారాయణ, హన్మంత్ రెడ్డి,వార్డ్ మెంబెర్స్ అబ్బాస్,శ్రీనివాస్,రాజు, శ్రీరామ్,సునీత క్రిష్ణ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు దామోదర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి, జ్ఞానేశ్వర్,మోయినోద్దీన్,అన్వర్,సలీం,ఆశ్రఫ్,కే రమేష్ గౌడ్,రఘుపతి రెడ్డి,వెంకటేష్ రెడ్డి,వినోద్,రాంచెంద్రయ్య,శ్రీనివాస్ రెడ్డి,కుమ్మరి క్రిష్ణయ్య,రాంరెడ్డి,మరియు ముస్లీమ్ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రేగడి చిలకమర్రి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,





షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 16 నగర నిజం కొందుర్గు మండలంలోని రేగడి చిల్కమర్రి గ్రామంలో రేగడి చిలకమర్రి ప్రీమియర్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు. టోర్నీ నిర్వాహకులు ముఖ్య అతిథి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గెలిచిన జట్లకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ గెలుపు సంతోషం చాలా అద్భుతంగా ఉంటుందని, ఏ క్రీడలోనైనా ప్రతి క్రీడాకారులు, ప్రతి క్రీడను స్ఫూర్తిగా తీసుకొని, పూర్తి నిబద్ధతతో ఆడి, క్రీడలో గెలిచేందుకు, ప్రథమ స్థానంలో నిలిచేందుకు కష్టపడి, ఇష్టపడి, తోటి క్రీడాకారులందరినీ కలుపుకొని పోయి సమిష్టి విజయం కోసం పోరాడాలని, గెలిచేందుకు అవసరమైన అన్ని క్రీడా టెక్నిక్లను వాడి అద్భుత ప్రదర్శనను కనబరచాలని క్రీడాకారులకు సూచించారు. క్రీడల వలన క్రీడాకారులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని గ్రామస్థాయి నుండి జాతీయస్థాయి వరకు ఎదిగేందుకు పట్టుదలతో కృషి చేయాలని, మనిషిలో పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని అన్నారు.ఈ కార్యక్రమం లో కొందుర్గు మండలం మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్,జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,మాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు,మాజీ సర్పంచు లు,బంధులాల్,బుచ్చయ్య,నరసింహారెడ్డి,ఖలీల్,ఆంజనేయులు,ఉపసర్పంచ్లు కుమార్,నర్సిములు, బిఆర్ఎస్ నాయకులు బుగ్గ రాములు,హరిశ్వర్ రెడ్డి,రవి గౌడ్,యాదయ్య,శేఖర్,వీరేందర్ రెడ్డి,వేణు,రాము,శ్రీకాంత్,సందీప్ పి.శేఖర్,సత్యం,రాములు,ప్రవీణ్,ఉమెంతల్ క్రిష్ణ,నర్సిములు,రాఘవేందర్ రెడ్డి మల్ల రెడ్డి,గుర్ల గణేష్, చిట్యాల రవి, రాజు,రాకేష్, సతీష్,క్రీడా క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# భార్యను బస్సు కిందికి తోసేసిన కిరాతకుడు

- శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద భర్త ఆమానుషం
- తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలైన మహిళ
- నిందితుడిని చితకబాది పోలీసులకు అప్పగించిన స్థానికులు





రాజేంద్రనగర్, మార్చి 16(నగరనిజం ప్రతినిధి):కట్టుకున్న భార్యపై అమానుషంగా ప్రవర్తించాడు ఓ కర్కోటకుడు. పీకల దాకా తాగిన మైకంలో ఉన్న ఆ ప్రబుద్ధుడు.... కట్టుకున్న భార్యను ఆర్టీసీ బస్సు కిందకి తోసేసాడు... ఫలితం భర్త ఉన్మాదానికి తీవ్ర గాయాల పాలైన సదరు మహిళ ఆసుపత్రిలో కోలు కుంటోంది. ఈ అమానుష ఘటన రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ ఆర్టీసీ బస్టాండులో శనివారం రాత్రి చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల తో పాటు స్థానిక పోలీసుల కథనం ప్రకారం ఈ దారుణానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబ్ నగర్ ప్రాంతానికి చెందిన జే. పద్మ (42) ఆమె భర్త బందన్న ఏదో పని నిమిత్తం హైదరాబాద్ కు వచ్చారు. ఈ మేరకు శనివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో శంషాబాద్ ఆర్టీసి బస్టాండ్ చేరుకున్న వీరి మధ్యన ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో తాగిన మైకంలో ఉన్న భర్త బందన్న తాను ఏం చేస్తున్నాడు సోయి లేకుండా కట్టుకున్న భార్య పద్మను నడుస్తున్న ఆర్టీసీ బస్సు కిందికి తోసేసాడు. దీంతో శంకరాపురం - సికింద్రాబాద్ బస్సు (ఏపీ 28, జెడ్ 5732) చక్రాల కింద నలిగిపోయిన పద్మ తీవ్ర గాయాలతో అపస్మారక స్థితికి చేరింది. అయితే ఆ సమయంలో అక్కడే ఉన్న ప్రయాణికులు కొందరు పద్మను బస్సు కిందకు తోసేసిన ఆమె భర్త బందన్న ను పట్టుకొని దేహశుద్ధి చేసి స్థానిక పోలీసులకు అప్పగించారు. ఘటనా స్థలానికి చేరుకున్న శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులు... తీవ్రంగా గాయపడ్డ పద్మను హుటాహుటిన 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం పద్మ ఆసుపత్రిలో కోరుకుంటోంది. మరో వైపు ఈ దారుణానికి ఒడిగట్టిన బందన్న ను అదుపులోకి తీసుకున్న పోలీసులు.... అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ముస్లింల ప్రేమ అభిమానం ఆప్యాయతలు నన్ని స్థానంలో నిలబెట్టాయి

- రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





ఖమ్మం : మార్చి 16, ( నగర నిజం బ్యూరో )ముస్లింల ప్రేమ అభిమానం ఆప్యాయతలే ఈ స్థానంలో నిలబెట్టాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం తనను కలిసిన ఖమ్మం రూరల్ , ఎదులాపురం మున్సిపాలిటీ ముస్లిం మైనార్టీలను ఉద్దేశించి , తన క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ముస్లింలు తనను ప్రేమ, అభిమానం ఆప్యాయతలు ఏ విధంగా పంచారో శీనన్న గూడా అదేవిధంగా వారి కష్టాలలో, అవసరాలలో పిలిచే పలికే వ్యక్తిగా గతంలో ఎలా ఉన్నాను అలాగే ఉంటానని పేర్కొన్నారు. ఖమ్మంలో రూరల్ మండలంలో , ఏదులాపురం మున్సిపాలిటీలో ముస్లింలు చెప్పిన సమస్యలను త్వరిత గతీతంగా రెవెన్యూ శాఖ నాదే కాబట్టి ,పరిష్కరిస్తానని హామీలు ఇచ్చారు. మసీదు ,షాదీ ఖానా విషయాలు ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని , అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న దృష్ట్యా ఏదో ఒక రోజు వచ్చి, ఇఫ్తార్ విందు ఏర్పాటుపై మాట్లాడుతానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎదులాపురం మున్సిపాలిటీ , కమ్మ రూరల్ మండలం జే ఏ సి నాయకులు సయ్యద్ సాదిక్ అలీ మహమ్మద్ గౌస్ పాషా మహమ్మద్ హుస్సేన్ షేక్ నజిరుద్దీన్ మొయిన్ హసన్ యాసీన్ జబ్బార్ ఆరిఫ్ రషీద్ ఖలీల్ జానీ జావేద్ జాఫర్ యాసిన్ నవాబ్ షరీఫ్ రఫీ జానీ ఖాన్ మౌలాలి మిర్జావలి యూసుఫ్ మస్తాన్ ఖాదర్ అబూబకర్ మదార్ మహబూబ్ సాహెబ్ బాజీ లు ఎదులాపురం మున్సిపాలిటీ , ఖమ్మం రూరల్ మండలం లోని ముస్లిం మైనార్టీ సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు.

# ప్రభు ఎలక్ట్రానిక్స్ ని ప్రారంభించిన కర్నాటి భాను ప్రసాద్





ఖమ్మం : మార్చి 16, ( నగర నిజం ప్రతినిధి ):నేలకొండపల్లి మండల కేంద్రంలోని పెట్రోల్ బంకు వెనుక చెన్నబోయిన మల్లయ్య ఆధ్వర్యంలో ప్రభు ఎలక్ట్రానిక్స్ అండ్ నర్సరీని సిపిఐ పార్టీ నేలకొండపల్లి మండల కార్యదర్శి కర్నాటి భాను ప్రసాద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ నిర్వాహకులు మల్లయ్య మాట్లాడుతూ టేప్ రికార్డు సౌండ్ సిస్టం కు సంబంధించి అన్ని రకాల స్పేర్ పార్ట్స్ లభించునని డెక్కులు తయారు అన్ని రకాల సర్వీస్ లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కనకబండి సీతారాములు సైదులు గౌతమ్ జర్నలిస్టు రోశయ్య ప్రభుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పైలాన్ ను ఆవిష్కరించిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్..





ఖమ్మం : మార్చి 16, ( నగర నిజం బ్యూరో ): ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ వద్ద ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నేటి తో రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన పైలాన్ ను వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆవిష్కరించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా పిప్పిరి నుంచి ఖమ్మం జిల్లా వరకు 36 నియోజకవర్గాల్లో భట్టి విక్రమార్క పాదయాత్ర చేశారు..ఏ స్ఫూర్తి తో పాదయాత్ర చేశారో అన్ని విషయాలు పైలాన్ లో ఏర్పాటు చేస్తామన్నారు..పాదయాత్ర సమయంలో ఆనాడు గద్దర్ వచ్చి పైలాన్ ను ఆవిష్కరించారు..గద్దర్ మన మధ్య లేరు కాబట్టి ఆయన ఫోటో కూడా పైలాన్ లో ఉండే విధంగా చూస్తామన్నారు..2023 మార్చి 16 న పాదయాత్ర మొదలు పెట్టి 1360 కిలో మీటర్ల పాదయాత్ర చేశారన్నారు..2023 మార్చి 16 న పాదయాత్ర మొదలు పెట్టి 1360 కిలో మీటర్ల పాదయాత్ర చేశారు. పాదయాత్ర ప్రారంభమైన నాటి నుంచి ముగింపు వరకు పాల్గొన్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ,ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు, రాజీవ్ గాంధీ,ఇల్లందు నియోజకవర్గానికి చెందిన కల్తీ వెంకట్ లను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు..ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య,వడ్డె నారాయణ రావు జెర్రిపోతుల అంజనీ బోయిన వేణు బచ్చలికూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు..

# మహేశ్వరం మండలాన్ని పూర్తిగా ఫ్యూచర్ సిటీలో కలపాలి

- స్థానిక నాయకత్వ లోపం వల్లనే మహేశ్వరం అభివృద్ధి కాలేక పోతుంది
- రేపు కాకి ఈశ్వర్ ఫంక్షన్ హాల్ లో అఖిలపక్ష నూతన కమిటీ ఎన్నిక
- అఖిలపక్ష సభ అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ వత్తుల రఘుపతి



మహేశ్వరం మార్చ్ 16 (నగరనిజం) :అభివృద్ధిలో మహేశ్వరం మండలం మరింత వెనక్కి వెళ్లకుండా చూసుకునే బాధ్యత పార్టీల కతీతంగా ప్రతి నాయకుడి పై ఉందని అఖిలపక్ష సభ అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ వత్తుల రఘుపతి పేర్కొన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని కర్నాటి మనోహర్ భవనంలో మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కల్పాల వద్ద,,? అనే అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి బిజెపి నాయకులు కడారి జంగయ్య యాదవ్ బిఆర్ఎస్ నాయకులు కర్నాటి మనోహర్ కర్రోల చంద్రయ్య తొ పాటు సిపిఐ నాయకులు దత్తు నాయక్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మహేశ్వరం మండలానికి ఓ ప్రత్యేకమైన స్థానం ఉంటుందని వారు గుర్తు చేశారు. మహేశ్వరం కేవలం చెప్పుకోవడానికి నియోజకవర్గమే కానీ అభివృద్ధిలో ఎంతో వెనుకబడిపోయిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గాన్ని పాలించే నేతలు స్థానికేతరులు అయినందునే మహేశ్వరం మరింత వెనక్కి నెట్టబడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా జెండాలు పార్టీలు పక్కనపెట్టి మహేశ్వరం మండల్ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేసే విధంగా కృషి చేద్దామని వారు నిర్ణయించుకున్నారు. మహేశ్వరం మండలంలో ఉన్నటువంటి ప్రతి గ్రామాన్ని ఫ్యూచర్ సిటీలో కలిపి అభివృద్ధి జరిగేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెద్దామని వారు పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో మహేశ్వరం మండలంలో ఉండాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు ఒక్కటిగా కందుకూరుకు తరలిపోతున్నాయని వారు ఆందోళన వ్యక్తపరిచారు. పక్కనే ఉన్న శంషాబాద్ ను మున్సిపాలిటీ చేశారు షాద్నగర్ ని మున్సిపాలిటీగా చేశారు తుక్కుగూడ ను మున్సిపాలిటీగా చేశారు ఆమన్ గల్ ప్రాంతాన్ని సైతం మున్సిపాలిటీగా చేశారు మరి మహేశ్వరాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రేపు మంగళవారం ఉదయం పది గంటలకు మహేశ్వరం మండల కేంద్రంలోని కాకి ఈశ్వర్ ఫంక్షన్ హాల్లో అఖిలపక్ష నూతన కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. ఏది ఏమైనా మహేశ్వరం మండలాన్ని వెంటనే ఫ్యూచర్ సిటీలో కలిపి ప్రభుత్వం జీవో జారీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల అఖిలపక్ష కమిటీతో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బస్వ పాపయ్య గౌడ్, మిద్దె సుదర్శన్ రెడ్డి బిజెపి మండల అధ్యక్షుడు యాదీశ్, పోతర్ల సుదర్శన్ యాదవ్, మహేశ్వరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బంగరిగళ్ల లాజర్, స్వర్ణగంటి సుభాష్, వత్తుల నారాయణ, కాకి ఈశ్వర్, మల్లేష్ యాదవ్,రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కౌలాలంపూర్ -హైదరాబాద్ విమానంలో సాంకేతిక లోపం

- శంషాబాద్ విమానాశ్రయంలో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్
- ఊపిరి పీల్చుకున్న 73 మంది ప్రయాణికులు




రాజేంద్రనగర్, మార్చి 16(నగరనిజం ప్రతినిధి):కౌలాలంపూర్ నుండి హైదరాబాద్ వస్తున్న ఎయిర్ ఏసియా విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో విమానాన్ని అత్యవసరంగా శంషాబాద్ విమానాశ్రయంలో ల్యాండింగ్ చేశారు. విమానం సేఫ్గా ల్యాండింగ్ కావడంతో ప్రయాణికులతో పాటు అధికారులు ఊపిరిపించుకున్నారు. కలకలం రేపిన ఈ ఘటన శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. శనివారం అర్ధరాత్రి 73 మంది ప్రయాణికులతో ఎయిర్ ఏసియా విమానం కౌలాలంపూర్ నుండి హైదరాబాద్ కు బయలుదేరింది. అయితే విమానం గగనతలంలో ఉండగానే ఉన్నట్లుండి సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో అప్రమత్తమైన పైలెట్ సాంకేతిక లోపాన్ని గుర్తించి వెంటనే శంషాబాద్ విమానాశ్రయం ఏటీసీ అధికారులకు సమాచారం అందించారు. ఏటీసీ అధికారుల అనుమతి తో విమానాన్ని అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. అయితే సాంకేతిక లోపం తలెత్తిన విమానం శంషాబాద్ విమానాశ్రయంలో సేఫ్ గా ల్యాండింగ్ కావడంతో ప్రయాణికులతో పాటు అంతా ఊపిరి పీల్చుకున్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# భగత్ సింగ్ స్మారకోత్సవాలను జయప్రదం చేయండి




ఇబ్రహీంపట్నం, మార్చి 16 ( నగరనిజం ) : నూనుగు మీసాల ప్రాయంలోనే తమ ప్రాణాలను తృణప్రాయంగా దేశం కోసం అర్పించిన యువకిశోరాలు భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవుల 94వ వర్ధంతి సందర్భంగా ఈనెల 17 నుంచి 23 వరకు జిల్లాలో నిర్వహించే స్మారకోత్సవాలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం ఇబ్రహీంపట్నంలోని పాషా నరహరి స్మారక కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.జగన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.శంకర్ లు మాట్లాడుతూ... దేశ స్వతంత్రం కోసం అలుపెరగని పోరాటం చేసి చిన్న వయసులోనే ఉరిపోయేలను ముద్దాడిన మహనీయులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులు అని అన్నారు. దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, అందరికీ రాజకీయ ఆర్థిక సామాజిక అసమానతులు లేని దేశాన్ని నిర్మించడం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా మహోన్నత పోరాటం చేసి ఈ దేశ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. నేటి యువత భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ లాంటి జాతీయోద్యమ వీరుల స్ఫూర్తితో సమాజంలో జరుగుతున్న అన్యాయాలు అక్రమాలు వివక్షతలపై పోరాటం చేయాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొస్తున్న మతోన్మాద విధానాలపై పోరాడాలన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వారి జయంతులు వర్ధంతిల సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ సంవత్సరం కూడా జిల్లాలో రక్తదాన శిబిరాలు శ్రమదానాలు ఇతర సామాజిక సేవా కార్యక్రమాలు తమ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ శ్రేణులకు యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆలంపల్లి జంగయ్య, చనమోని రాఘవేందర్, ఎస్ఎఫ్ఐ నాయకులు మద్దెల శ్రీకాంత్ మరియు వేణు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి 51,000 రూపాయలు విరాళం అందజేసిన చేగూర్ సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్,





షాద్నగర్ ప్రతినిధి మార్చి 16 నగర నిజం నందిగామ మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయం పునర్ నిర్మాణానికి తన వంతుగా నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామానికి చెందిన చేగుల్ సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్ 51000 రూపాయలు విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా చేగుర్ సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్ దేవాలయ కమిటీ సభ్యులకు ఆర్థిక సాయాన్ని అందజేశారు. గొల్లపల్లి అశోక్ సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతూ దేవాలయ కమిటీ సభ్యులు గొల్లపల్లి అశోక్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ కార్యనిర్వహక అధ్యక్షుడు జిల్లెల్ల బాల్ రెడ్డి, కమిటీ జిల్లెల్ల వెంకట్ రెడ్డి చెక్కల ఎల్లయ్య, బంటారం సుదర్శన్ గౌడ్, దేపల్లి కుమార్ గౌడ్, ఎదిర శ్రీకాంత్ గౌడ్, తుమ్మల నరసింహులు, బంట్రపు జంగయ్య గౌడ్, మెక్కొండ కుమార్ గౌడ్, లింగం,యాదగిరి, నరసింహులు, సాయి, నాగరాజు,మోగిలిగిద్ద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన... పాత్రికేయుని జన్మదిన వేడుకలు

- ప్రశాంత్ కు శుభాకాంక్షలు తెలిపిన తోటి పాత్రికేయులు, మిత్రులు కుటుంబ సభ్యులు.
- సరిత హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన ప్రశాంత్
- ప్రశాంత్ పై ఉన్న అభిమానంతో కేకుపై దేవుడు అని రాయించిన హాస్పటల్ మేనేజ్మెంట్ వెంకట్.
- ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదములు.... ప్రశాంత్







వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 16 నగర నిజం: అంబరాన్ని అంటిన జిల్లా పాత్రికేయుని జన్మదిన వేడుకలు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం నాడు హెర్బల్ లైఫ్ న్యూట్రిషన్ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో నగరనిజం జిల్లా పాత్రికేయులు ప్రశాంత్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం తోటి మీడియా మిత్రులు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మిత్రుల సమక్షంలో మరొక కేకును కట్ చేయించారు. ఉదయం నుండి పాత్రికేయునికి జన్మదిన శుభాకాంక్షలు అంటూ స్నేహితులు, పాత్రికేయులు, రక్తసంబంధికులు, మరియు చిన్ననాటి స్నేహితులు ఇలా ప్రతి ఒక్కరు ప్రశాంత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సరిత హాస్పటల్ యాజమాన్యం ప్రశాంతపై ఉన్న అభిమానంతో కేకు పై దేవుడని పేరు రాయించి ఆయనపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. బ్రదర్ శేఖర్ ప్రశాంత్ కుమార్ తలపై చేతిపెట్టి ప్రార్థించారు. భార్య పిల్లలను బ్రదర్ శేఖర్ దీవించారు. ప్రశాంత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారు దేవుడు మిమ్ములను దీవించును గాక అని, మీరు మరింత ఉన్నత స్థాయిలో ఉండాలని మీరు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్నేహితుల, కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నామని స్నేహితులు బంధువులు రక్తసంబంధీకులు తోటి పాత్రికేయులు కోరుకుంటున్నామన్నారు.జన్మదిన సందర్భంగా ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మీ ఇంట్లో కుటుంబ సభ్యునిగా భావించి నా జన్మదిన వేడుకలకు విచ్చేసి రోజంతా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందించిన అమ్మానాన్నలకు, కుటుంబ సభ్యులకు, పెద్దలకు, తోటి పాత్రికేయులకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు, ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.

# ఐమాక్స్ లైట్ల ఏర్పాటు స్థల పరిశీలన

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



నారాయణపేట,మార్చి 16( నగర నిజం ): నారాయణ పేట జిల్లా నర్వ మండలం కొత్తపల్లి గ్రామం లో ఐమ్యాక్స్ లైట్లు ఏర్పాటు చేయుటకై స్థల పరిశీలన చేసిన బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి గారు మరియు బీజేపీ మండల అధ్యక్షులు అజిత్ సింహ రెడ్డి గారు విజయ్ రామ్ గారు, సతీశ్ గారు మీసాల అశోక్ గౌడ్, బూత్ అధ్యక్షులు నర్సింలు, నారాయణరెడ్డి గారు బాల్ రెడ్డి, మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గారెల శ్రీను కూతురు లియాన్సిక జన్మదిన వేడుకలలో పాల్గొన్న మాజీ జడ్పీ వైఎస్ చైర్మన్ ఈటా గణేష్, చేగుర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ళ విట్టల్,




షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 16 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామం గారెల శ్రీను, జయశ్రీ గార్ల కూతురి లియాన్సిక పుట్టినరోజు వేడుకలలో వినాయక గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. లియాన్సికను ఆశీర్వదించిన రంగారెడ్డి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈటా గణేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ళ విట్టల్ ముదిరాజ్ ఈ కార్యక్రమంలో బండోనిగూడ తాజా మాజీ సర్పంచ్ జెట్ట కుమార్ ,మాజీ డిప్యుటీ సర్పంచ్ రేనట్ల సురేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పబ్బే శేఖర్, ఎర్రోళ్ల నరసింహ, నా సమ్మల జంగయ్య, వడ్ల శ్రీనివాస్ చారి, (బాల్ల రమేష్, బబ్లు) గారెల జంగయ్య, గోస్త రవి, గారెలు గోపాల్, ఎన్ బాలరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## చంద్ర ఘడ్ కోటను పర్యాటక కేంద్రంగా అబివృద్ధి చేస్తాం మంత్రి జూపల్లి



నారాయణ పేట మార్చి 16 (నగర నిజం): నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గం అమరచింత మండలం చంద్రఘాడ్ కోటను సందర్శించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు గౌరవ శ్రీ జూపల్లి కృష్ణారావు గారు, మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవ శ్రీ డా"వాకిటి శ్రీహరి గారు, కాంగ్రెస్ పార్టీ గీత సంఘం చైర్మన్ కేశమ్ నాగరాజ్ గౌడ్ గారు, నారాయణ పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి గారు. అనంతరం గౌరవ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఎంతో ప్రాచుర్యం పొందింది చంద్రఘుడ్ కోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచాలని మంత్రి గారికి ఎమ్మెల్యే గారు విన్నవించారు. అందుకు గౌరవ మంత్రి గారు మాట్లాడుతూ ముందుగా ఇక్కడికి పురావస్తు శాఖ అధికారుల పర్యవేక్షణ లో పరీక్షించి కోట చరిత్రను తెలుసుకోవని ఆదేశించారు. అలాగే చంద్ర ఘడ్ కోట పర్యాటక కేంద్రంగా అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ఇరవై అయిదు లక్షల రూపాయల నిధులను మంజూరు అయ్యేలా చేస్తానని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గోన్నారు

# కుమ్మరిగూడ బీటీ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,


- కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షులు జే సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో





షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 16 నగర నిజం : కొత్తూరు టూ కుమ్మరిగూడ రహదారి విస్తరణ, అభివృద్ధి పనుల్లో భాగంగా ఆదివారం బీటీ (బ్లాక్ టాప్) రోడ్డు పనులను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో కుమ్మరిగూడ, ఫాతిమాపూర్ గ్రామ పెద్దల సమక్షంలో ఈ కార్యక్రమం కొనసాగింది. 24 అడుగుల వెడల్పు, రెండు కిలోమీటర్ల పొడవుతో రహదారి పనులు చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను స్థానిక నేతలు, గ్రామస్తులు సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.దత్తత ఉత్తదే.. : ఎమ్మెల్యేగత ఎమ్మెల్యే నియోజకవర్గం లోని కొత్తూరుతో పాటు మొగిలిగిద్దను దత్తత తీసుకున్నారు. వీటిలో పోచికపుల్ల అభివృద్ధి కూడా చేయలేదు. ఎన్నికలకు ముందు అభివృద్ధి పేరుతో అక్కడక్కడ కొబ్బరికాయలు కొట్టారు. కాగితాల్లో రూ.కోట్లు చూపెట్టి ఎన్నికల్లో లబ్ది పొందాలనుకున్నారు. కానీ ప్రజలు అన్నీ గమనించారు. నేను వారిలా రాజకీయాలు, విమర్శలు చేయను. నా పనితనం కాగితాల్లో కాదు కళ్ళ ముందు కనిపిస్తుంది. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారు. బాహాటంగా చర్చించుకుంటున్నారు కూడా.. అర్హులందరికీ కావాల్సినన్ని ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందజేస్తాం" అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో..మాజీ ఎంపీపీ వేణుగోపాల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జెనిగే జగన్ మహేష్ గౌడ్, బాల్ రెడ్డి, చంద్రయ్య గౌడ్, విజయపాల్ రెడ్డి, చిలకమర్తి నరసింహ, పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 17 (ప్రతినిధి ఎర్రమను బాలరాజు) పానుగల్ కె ఎన్ ఆర్ ,గార్డెన్ లో ఆదివారం నాడు గోప్లాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాణి, దశరథం ఆహ్వానం మేరకు వారి అన్న కుమారుడు వంగలి శివ కార్తీక్,, ప్రియాంక వివాహ వేడుకల పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన పాన్గల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి మాజీ ప్రజాప్రతినిధులు కేతేపల్లి రవి వెంకటేష్ నాయుడు,పుల్లారావు నాయకులు, వాల్మీకి నాయుడు, సింగల్ విండో డైరెక్టర్ ఉస్మాన్, నరేందర్ గౌడ్, జన్మనాయుడు, కృష్ణ, గ్రామ జూపల్లి యువసేన నాయకులు, వంగలి నాగరాజు మాదిగ, కార్యకర్తలు, తదితరులు, పాలుగోన్నారు,

# ఆర్థిక అవస్థలున్నా... అభివృద్ధిలో తగ్గేదేలే!

- ప్రతి క్షణం... వరంగల్ ప్రగతి కోసం రేవంతన్న పరితపన
- స్టేషన్ ఘనపూర్ లో మంత్రి కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు





వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 16 నగర నిజం : తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు సృష్టించిన విధ్వంసానికి ప్రస్తుతం మనం ఎన్నో ఆర్థిక అవస్థలు ఎదుర్కొంటున్నామని అయినా తాము రాష్ట్ర అభివృద్ధిలో ఎక్కడా తగ్గడం లేదని తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో పర్యటించి, పలు శంకుస్థాపనలు, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రూ.800 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఆడబిడ్డల స్వయం సహాయక సంఘాలకు ఆర్టీసీ బస్సులు అందజేశారు. మహిళా శక్తి పథకం ద్వారా లబ్ధిదారులకు ఆర్టీసీ బస్సులను సీఎం రేవంత్ అందించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన ప్రజాపాలన విజయోత్సవ సభలో మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు.., సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సభలో మంత్రి సురేఖ ప్రసంగిస్తూ... ప్రతి క్షణం తెలంగాణ ప్రజలు, వరంగల్ బిడ్డల కోసం సీఎం రేవంతన్న పరితపిస్తున్నాడని చెప్పారు. అందుచేత, సీఎం రేవంతన్నకు తాము అంతా అండగా ఉంటామన్నారు. వరంగల్ ను సొంత ప్రాంతంలా చూస్తున్న సీఎం రేవంతన్నకు మంత్రి సురేఖ థ్యాంక్స్ చెప్పారు. గత ప్రభుత్వంలో స్టేషన్ ఘనపూర్, వరంగల్ జిల్లాలోని ఇతర నియోజకవర్గాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆగ్రహించారు. అయితే, రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక... వరంగల్ ను తన సొంత ప్రాంతంలా అభివృద్ధి చేస్తున్నారన్నారు. తన సహచర మంత్రి సీతక్క కూడా రాష్ట్రంలోని మహిళా అభ్యున్నతికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నరని ప్రశంసించారు. వరంగల్ రెండోవ రాజధాని లాగా అభివృద్ధి చేయడం తకెంతో సంతోషంగా ఉందన్నారు.

**వరంగల్ ను టూరిజం స్పాట్ గా డెవలప్ చేయండి**

వరంగల్ లో టూరిజం డెవలప్ మెంట్ కి మంచి అవకాశాలున్నాయని మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంతాన్ని ఒక మంచి టూరిజం స్పాట్ లాగా డెవలప్ చేయాలని సీఎంను కోరారు. రాణి రుద్రమ దేవి, సమ్మక్క-సారక్క లాంటి గొప్పగొప్ప మహిళా మణులు ఏలిన గడ్డ ఈ వరంగల్ అని ఆమె గుర్తు చేశారు. అయితే, ఇక్కడ ఏం చేయాలన్న ఆర్కియాలజీ డిపార్టుమెంటు వారు కొంచం సహకరించడం లేదని సీఎం దృష్టికి మంత్రి సురేఖ తీసుకెళ్ళారు. ఈ విషయంపై దృష్టి సారించాలని సీఎంను మంత్రి సురేఖ కోరారు. రేవంతన్న మాట ఇస్తే తప్పరని.... పాత వరంగల్ ను కొత్తగా... సరికొత్తగా చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ హామీలు నేరవేరుస్తూ ముందుకు వెళ్ళుతున్నారని కితాబిచ్చారు. నిన్న రేవంతన్న అసెంబ్లీలో ఇచ్చిన స్పీచును చూస్తే, కాంగ్రెస్ ఈ రాష్ట్రానికి ఏం చేస్తుందో... ఏం చేయాలనుకుంటుందో అందరికీ అర్థం అవుతుందని స్పష్టం చేశారు. ఎయిర్ పోర్టు, టెక్స్టైల్ పార్కు కూడా త్వరలో రాబోతున్నాయని... వీటి కోసం రేవంతన్న ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో సీఎం వెంట తాము అందరం ఉంటామని మంత్రి సురేఖ పునరుద్ఘాటించారు.

## తండ్రి కోరిక మేరకు పట్టుదలతో గ్రూప్ 1 అత్యధిక ర్యాంకు సాధించిన కూతురు సుమ శ్రీ



**వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 17 (ప్రతినిధి ఎర్రమను బాలరాజు)వనపర్తి పట్టణానికి చెందిన సంతోషమ్మ క్రి శి కృష్ణయ్య కూతురు గ్రూపు 1 అత్యధిక ర్యాంక్ సాధించడం ద్వారా సంతోషం వ్యక్తం చేసిన సుమ శ్రీని తండ్రి కోరిక ను తండ్రి చెప్పిన మాటలు విని దృష్టిలో ఉంచుకొని పట్టుదలతో గ్రూప్ 1 అత్యధిక ర్యాంకు సాధించిన సుమ శ్రీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన వనపర్తి జిల్లా మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ ఎత్తం రవికుమార్ పానుగల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి కేతేపల్లి రవి వనపర్తి జిల్లా దళిత సంఘాలు నాయకులు మరియు అన్ని పార్టీల ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ,**

## మానవత్వం చాటుకున్న 2006-07 టెన్త్ బ్యాచ్ మిత్రబృందం



వనపర్తి,బండపల్లి, మార్చి,16,(నగర నిజం) : మండల పరిధిలోని బండపల్లి గ్రామానికి చెందిన 2006-07 టెన్త్ క్లాస్ బ్యాచ్ మిత్రబృందం తమ సహపాఠి యుగంధర్ నాయుడు ఆధ్వర్యంలో మానవత్వం చాటుకున్నారు.గ్రామానికి చెందిన పి. రేణుక తండ్రి ముగ్గురు ఆడపిల్లలతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని గమనించిన సహచరులు, ఆమె కుటుంబానికి చేయూతనిచ్చేందుకు ముందుకొచ్చారు. సహచరుల సహాయ సహకారాలతో రూ.23,000 నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా తోటి క్లాస్మెంటు అయినా వేరే గోప్లాపూర్ గ్రామానికి చెందిన చంద్రకళ భర్త యాదగిరి 20 రోజుల క్రిందటనే ఆర్థిక ఇబ్బందులతో చెట్టుకు ఉరేసుకొని చనిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు ఆమె కూడా 23,000 వేల రూపాయలు నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఆమెకు ఒక అబ్బాయి. ఒక అమ్మాయి. గ్రామంలోనే పిల్లలను చదివించుకుంటూ జీవనోపాధి కొనసాగించుకుంటుంది. పి. రేణుక, చంద్రకళ వారు విద్యార్థి దశలో పానగల్ మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుకున్నారు. అనంతరం వారికి వివాహమై భర్తలు కోల్పోయినందువలన సొంత గ్రామంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఈ విషయాన్ని తెలుసుకున్న టెన్త్ క్లాస్ బ్యాచ్ వారు వారికి తోచినంత చందా రూపంలో తోచిన తార్థిక సహాయం చేశారు పి. రేణుక, చంద్రకళ వారు మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాస్మిన్ బేగం, వనజ, రమేష్, కిరణ్, శివకుమార్, ప్రవీణ్, అహ్మద్, యూసుఫ్ తదితర మిత్రులు పాల్గొని తమ సహాయాన్ని అందించారు. ఈ చర్య బండపల్లి గ్రామంలో మానవత్వాన్ని ప్రతిబింబిస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలిచింది.

## గ్రూప్ 1 ర్యాంక్ సాధించిన సుమశ్రీని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి



వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 17 వనపర్తి పట్టణం 19 వార్డుకు చెందిన సుమ శ్రీ ఇటీవల విడుదలైన గ్రూప్ 1 ఫలితాల్లో మల్టీ జోన్లో మొదటి ర్యాంకు సాధించింది ఈ సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ఆదివారం రోజున సుమశ్రీని వారి ఇంటి వద్ద శాలువాలతో సన్మానించి అభినందించారుకష్టపడి చదివి ర్యాంకు సాధించిన సుమశ్రీ అందరికీ ఆదర్శవంతం అవ్వాలని ఆకాంక్షించారు ఉన్నత చదువుల అభ్యసించేందుకు పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని అందుకు సుమశ్రీనే నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో తల్లిదండ్రులు గోర్ల కృష్ణయ్య కి సే గోర్ల సంతోషమ్మ అక్క డా సృజన శ్రీ బాబాయ్ గోర్ల రాము మేనమామ గంధం భాస్కర్ ఎత్తం రంజిత్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, లక్కాకుల సతీష్, ఆయా వార్డుల మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన

- పలు కుటుంబాలని పరామర్శ
- వివిధ శుభకార్యాలలో పాల్గొన్న
- వనపర్తి జిల్లాను క్రీడా హబ్ గా మారుస్తాం
- ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి
- రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటి చైర్మన్ శివసేన రెడ్డి పాల్గొన్నారు













వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 17 వనపర్తి నియోజకవర్గం లో ఆదివారం నాడు పలు కార్యక్రమాలులో సుడిగాలి పర్యటన ఎమ్మెల్యే పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన పశుగ్రసం కాలిపోయిన బాధితులను పరామర్శించారు అనంతరం పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో అంజనమ్మ పూరీ గుడిసె ప్రమాదవశాత్తు పూర్తిగా కాలిపోవడం జరిగింది ఆ కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం ఎమ్మెల్యే అందించడం జరిగింది అదే మండలానికి చెందిన చిలకటోన్ పల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డ్ సభ్యులు జానకి రాములు భార్య గుండె నొప్పితో చనిపోవడం జరిగింది కుటుంబానికి అండగా ఉంటానని హామీ పాఠశాల కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వనపర్తి పట్టణం మర్రికుంటలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రితంబర పాఠశాల కార్యాలయాన్ని వనపర్తి శాసనసభ్యులు ప్రారంభించారూ పాఠశాలలో విద్యార్థులకు ఉన్నత చదువుతోపాటు మానవత విలువలను నేర్పించాలని నిరుపేదలకు అందించే విద్యను వ్యాపార దృష్టితో చూడకూడదని ఆయన సూచించారు కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు 2..నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వనపర్తి పట్టణం 19వ వార్డుకు చెందిన వెంకటయ్య కుమారుడి వివాహానికి తూడి మేఘారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు నూతన ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం 3గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే వనపర్తి పట్టణం నాగవరం కు చెందిన హమాలీ బాలరాం నూతన గృహప్రవేశానికి ఆదివారం గౌరవ శాసనసభ్యులు తుడి మేఘారెడ్డి హాజరయ్యారుఈ సందర్భంగా ఆయన సత్యనారాయణ స్వామి తీర్థప్రదాయాలను స్వీకరించారు నూతన గృహ నిర్మాణం అనేది ప్రతి ఒక్కరికి ఉండే కళ అని ఆ కలను సార్థకత చేసుకోవడం మనిషి పట్టుదలపై ఆధారపడి ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు లస్సీ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వనపర్తి పట్టణం మర్రి కుంటలో యువకులు జాహేద్ ఏర్పాటు చేసుకున్న నూతన లస్సీ స్టాప్ కేంద్రాన్ని ఆదివారం రోజున వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రారంభించారు యువకులు స్వయం ఉపాధి పై దృష్టి సారించి భవిష్యత్తును ఆదర్శప్రాయంగ మలచుకునేందుకు ఇలాంటి యువకులు నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు 5. డోలారోహణ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వనపర్తి పట్టణం 11వ వార్డుకు చెందిన స్వాతి,అజయ్ కుమార్ దంపతుల కూతురు సాన్విక డోలారోహణ కార్యక్రమానికి ఆదివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై చిన్నారి నీ ఆశీర్వదించారు పిల్లల జీవితాల్లో ఇలాంటి ముఖ్యమైన ఘటనలు ఎప్పటికీ తల్లిదండ్రులకు జ్ఞాపకం ఉండిపోతాయని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా తల్లిదండ్రులకు పిల్లలపై ఉన్న అభిమానాన్ని చాటుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు అనంతరం వనపర్తి జిల్లాలోని క్రీడా హబ్ గా మారుస్తాం 7,50 కోట్లతో త్వరలోనే టర్ఫ్ మైదానం ఏర్పాటు వనపర్తి పట్టణానికి జాతీయ గుర్తింపు గా క్రీడా మైదానం నిర్మిస్తాం ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అత్తారింటి చైర్మన్ శివసేన రెడ్డి పాల్గొన్నారు కార్యక్రమంలో వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు, పట్టణాధ్యక్షులు చీర్ల చందర్, లక్కాకుల సతీష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## లీడింగ్ ఎలక్ట్రానిక్ కంపెనీ ఆధ్వర్యంలో జాబ్ మేళా

- మహిళలు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి
- కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేకర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, మార్చి 16 ( నగరనిజం ) : ఈ నెల 18న ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలో లీడింగ్ ఎలక్ట్రానిక్ కంపెనీ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేకర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ వద్ద ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జాబ్ మేళా కొనసాగుతుందని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దీనికి మహిళలు 18 నుండి 33 సంవత్సరాలు కలిగి ఉండాలన్నారు. మహిళలకు పెద్ద ఎత్తున ఉపాధిని కల్పించాలనే ఉద్దేశ్యంతో జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కావున మహిళలంతా ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందులో టెన్త్, ఇంటర్, డిగ్రీ, విద్యాహరతలో పాస్ / ఫెయిర్ వారు కూడా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మహిళలను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు తమ వంతుగా కృషి చేస్తున్నట్లు వివరించారు. గ్రామ ప్రజలకు నా వంతుగా సహాయ,సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. ఇట్టి జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలి

- ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్
- ఎస్టీయూ రంగారెడ్డి జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం



ఇబ్రహీంపట్నం, మార్చి 16 ( నగరనిజం ) : రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్ గారు అన్నారు. ఎస్టీయూ రంగారెడ్డి జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.... పెండింగ్ బిల్లుల మంజూరు, ఇతర సమస్యల సాధనకు రాష్ట్ర జేఏసీ ఉద్యమ కార్యాచరణ ప్రకటించిందని వారు తెలిపారు. ఏప్రిల్ 1 నుండి 30 వరకు నియోజకవర్గ స్థాయిలో శాసన సభ్యులకు వినతి పత్రాల సమర్పణ, మే 15 న జిల్లా కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు ఉంటాయని వారు తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే జూన్ 9వ తేదీన రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని వారు తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా పెండింగులో ఉన్న 5 డీఏలను విడుదల చేయాలని, ఉపయోగపడే ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని, 51 శాతం ఫిట్ మెంట్ తో పీఆర్సీ ఇవ్వాలని వారు అన్నారు. రంగారెడ్డి జిల్లా ఎస్టీయూ అధ్యక్షులు పుట్టపాక ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... జిల్లాలో స్థానికేతరుల కోటా మించి పోయిందని, స్థానిక నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తు పాండురంగారెడ్డి కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టి ఉద్యమాలే సమస్యల పరిష్కారానికి శరణ్యం అని అన్నారు. కార్యక్రమంలో 45 మంది మహిళా ఉపాధ్యాయులను జిల్లా శాఖ పక్షాన ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్టీయూటీఎస్ రాష్ట్ర నాయకులు సుధాకర్, కృష్ణారెడ్డి, శ్రీనివాసరావు, రాజమని, వీరమణి, భార్గవి, శంకర్ మాతంగి, బ్రహ్మచారి, పరమేష, బాలక్రిష్ణ, నవీన్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## అసెంబ్లీలో గవర్నర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డి, కే.టి.అర్‌ల దిష్టి బొమ్మ దగ్ధం

- తూప్రాన్ లో కాంగ్రెస్ శ్రేణులు నిరసన కార్యక్రమం





మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్, మార్చి,16.తెలంగాణ అసెంబ్లీ లో గవర్నర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డి, కే.టి.అర్ ల దిష్టి బొమ్మ దగ్ధం చేసి తూప్రాన్ లో కాంగ్రెస్ శ్రేణులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం రాష్ట్ర నాయకులు అంక్షా రెడ్డి, మనోహర బాద్ తాజా మాజీ సర్పంచ్ రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు పల్లెర్ల రవీందర్ గుప్త, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్ లు కోడిప్యాక నారాయణ గుప్త, జిన్నా భగవాన్ రెడ్డి, మాజీ ఎంపిపి వెంకటేష్, ఫ్యాక్స్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, అర్.చిన్న నాగరాజు గౌడ్, అనిల్, ఉమర్, హజార్, సమీర్, ఆబోతు పల్లి నర్సింలు, గుర్రం రాము, తుమ్మెట శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## వేసవిలో అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యుత్తు శాఖ అధికారులకు సూచింన.




మెదక్ బ్యూరో/నగర నిజం: 16. అదివారం ఆదివారం జిల్లా కేంద్రంలోని మంబోజి పల్లి ఏరియాలో 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ ను జిల్లా కలెక్టర్ రాజ్ ఆకస్మిక తనిఖీ చేశారు.విద్యుత్ సరఫరా ఇన్ పుట్, ఔట్ పుట్ గురించి, ట్రాన్స్ ఫార్మర్లు, ఫీడర్ల గురించి విద్యుత్ శాఖ ఎస్సీ శంకరును అడిగి తెలుసుకున్నారు. నిరంతరాయ విద్యుత్ అందించడంపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూవేసవిలో విద్యుత్ వినియోగం పెరుగుతుందని, పెరుగుదలకు అనుగుణంగా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించారు. వేసవిలో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశమున్నందున, ముందస్తు ప్రణాళికలతో అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లు, ఇతర సాంకేతిక పరంగా ఎదురయ్యే అంశాలలో. లోపాలు ఉంటే వెంటనే సరిచేయాలని తెలిపారు.ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు సిద్ధంగా ఉంచడం, లోడ్ మేనేజ్‌మెంట్‌కు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం వంటి చర్యలను అమలు చేయాలని పేర్కొన్నారు. . జిల్లాలో 33/11 కెవి ఉప విద్యుత్ కేంద్రాలు 126 ఉన్నాయని, వాటి పరిధిలో ప్రతి రోజు విద్యుత్తు వినియోగం నమోదులు చేయాలని ఆదేశించారు. సిబ్బంది చాలా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా వ్యవసాయ, పారిశ్రామిక, గృహ వినియోగ దారులకు అంతరాయం లేకుండా 24 గంటలు నిరంతరాయ సరఫరా ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్తు శాఖ ఎస్ ఈ శంకర్, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ శంకర్ కుటుంబానికి పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేత



మెదక్ బ్యూరో/నగర నిజం: రామాయంపేట లోని ఎస్సీ కాలనీకి చెందిన బైరం శంకర్ 15 రోజుల క్రితం బైక్ ఆక్సిడెంట్ అవ్వడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ శంకర్ కుటుంబానికి పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో జి శ్రీనివాస్ నాయక్. అంబేద్కర్ యూత్ క్లబ్ సభ్యులు. డైరెక్టర్ సురేందర్. టంకరి వెంకట్ నాగ ప్రశాంత్. శ్రీకాంత్ గిరి మహేష్ బాబు రవి స్వామి తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అహంకార ధోరణి మార్చుకోవాలి

- దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు సరికావు
- గడ్డం ప్రసాద్ కు జగదీష్ రెడ్డి క్షమాపణ చెప్పాలి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోసుపల్లి అరుణ్



ఇబ్రహీంపట్నం, మార్చి 16 ( నగరనిజం ) : స్పీకర్ దళితులైనందునే బిఆర్ఎస్ నేతలు స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోసుపల్లి అరుణ్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ ప్రజాప్రతినిధులంటే బీఆర్ఎస్ పార్టీకి ఎందుకు అంత చిన్నచూపు అని ప్రశ్నించారు. దళిత వర్గానికి చెందిన స్పీకర్ గడ్డం ప్రసాద్ ను టార్గెట్ చేయడం మంచిది కాదన్నారు. దళితులను అవమానించడమే బీఆర్ఎస్ నాయకులు పనిగా పెట్టుకున్నారని, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అసెంబ్లీలో అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి తన అహంకార ధోరణి మార్చుకోవాలని ఘాటుగా విమర్శించారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఏకపక్షంగా సంబోధిస్తూ అసెంబ్లీ సాక్షిగా బెదిరింపులకు పాల్పడిన జగదీశ్వర్ రెడ్డి శాసన సభ్యత్వాన్ని రద్దు చేయాలని, దళితులు బాగుపడితే ఓర్చుకోలేని దొరల పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ దళిత స్పీకర్ ను చూసి ఓర్వలేకపోతుందన్నారు. అణువణువునా దొరల ఆహంకారం బీఆర్ఎస్ పార్టీలో కనిపిస్తుందని దళిత బహుజనుల పట్ల బీఆర్ఎస్ నాయకులు నిలువెల్లా విషం చిమ్ముతున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పిన బుద్ధి రాలేదన్నారు. కావాలనే ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న వేషాలు ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. మరోసారి కాంగ్రెస్ నాయకులపై ఎవరైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కు ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్పీకర్ కు క్షమాపణలు చెప్పేంత వరకు ఆయనను కాంగ్రెస్ పార్టీ విడిచిపెట్టదని అన్నారు. లక్షలాది ప్రజలు వీక్షించే శాసనసభ సమావేశాల్లో సభ్యులను అవమాన పరిచేలా, కించ పరిచేలా చులకనగా మాట్లాడే పద్ధతిని ఇకనైనా మానుకోవాలని ప్రతిపక్ష నేతలకు బోసుపల్లి అరుణ్ హితవు పలికారు.


# 25 ఏండ్ల కలయిక... అవధుల్లేని ఆనందం

- గతాన్ని నెమరేసుకుని... ఆనందాన్ని పంచుకొని
- ఆప్యాయ పలకరింపులు... ఆత్మీయ కరచాలనాలు
- చదువులమ్మ బడి... అమ్మ ఒడి
- ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఇబ్రహీంపట్నం, మార్చి 16 ( నగరనిజం ) : ఆప్యాయ పలకరింపులు.. ఆత్మీయ కరచాలనాలు... భావోద్వేగ సన్నివేశాలు వెరసి పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వేదికయింది. మంచాల మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలకు చెందిన 1999 – 2000 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఇబ్రహీంపట్నం సమీపంలోని ఆర్కేడీలోని ఓ రిసార్ట్ లో ఒకే చోటుకు చేరి సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల తరువాత కలుసుకొని చాలా ఉత్సహంగా గడిపారు. గతాన్ని నెమరేసుకొని ఆనందంగా గడిపారు. ఒకరితో ఒకరు గతాన్ని పంచుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. దేశ, విదేశాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో స్థిరపడినవారు ఒకే చోట కలుసుకుని పాత జ్ఞాపకాలను తలచుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత స్నేహితులంతా ఒకే చోట చేరడం చాలా సంతోషాన్ని ఇస్తుందన్నారు. మానవ జీవితంలో కులమతాలకు అతీతంగా ఉన్నది కేవలం ఒక స్నేహం మాత్రమేనని అన్నారు. జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి ఎదిగిన స్నేహాన్ని మాత్రం మరువలేమన్నారు. ఈ సందర్భంగా అలనాటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. 25 సంవత్సరాల తర్వాత అందరం కలుసుకొని ఇలాంటి వేడుక నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు వివిధ రంగాలలో రాణించడం అభినందనీయమన్నారు. ఆనాడు గురువులు తమకు బోధించిన బోధనలు సూచించిన మార్గాలు నేర్పిన క్రమశిక్షణనే తమను ప్రస్తుతం సమాజంలో ఇంతటి ఉన్నత స్థానంలో నిలబడగలిగేలా ప్రేరేపించాయని ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. బాల్య జీవితం మానవ జీవితంలో మరువలేనిదని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని గురువుల ప్రోత్సాహంతోనే తాము ఉన్నతంగా ఎదిగినట్లు పూర్వ విద్యార్థులు గుర్తు చేశారు. భవిష్యత్తులో ఎవరికి ఏ కష్టం వచ్చినా తోటి స్నేహితులకు అండగా నిలబడాలనే నిర్ణయం తీసుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత స్నేహితులంతా ఒకే చోట చేరడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. అనంతరం అలనాటి గురువులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలకిష్టయ్య, జైపాల్ రెడ్డి, యాదయ్య, రవీందర్ రెడ్డి, సత్తయ్య, ఇసాక్, వేణుగోపాల్, పూర్వ విద్యార్థులు పాండురంగారెడ్డి, బుగ్గరాములు, మురళి, భాస్కర్ రెడ్డి, శివశంకర్, జగదీష్, గణేష్, వంశీ, రాజ్ కుమార్, మంగ, మంజుల, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ



ఇబ్రహీంపట్నం, మార్చి 16 ( నగరనిజం ) : పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ రాజు అన్నారు. ఆదివారం తమ పెండ్లి రోజును పురస్కరించుకొని మున్సిపల్ సిబ్బందికి వారు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విధి నిర్వహణలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఆమోఘం అన్నారు. వారు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. గ్రామాలు, పట్టణాలు పచ్చగా ఉన్నాయంటే అందుకు కారణం పారిశుద్ధ్య కార్మికులేనని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో వారి పాత్ర చాలా కీలకం అన్నారు. అందుకు కార్మికులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. అనంతరం కార్మికులు తాజా మున్సిపల్ చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ రాజుకు పెండ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పొట్టి శ్రీరాములు పేరు మార్చాలనుకోవటం సరికాదు

- ఆర్యవైశ్య మహాసభ జిల్లా నాయకులు సంతోష్ గుప్తా



ఇబ్రహీంపట్నం, మార్చి 16 ( నగరనిజం ) : హైదరాబాద్ నగరంలోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు తొలగించాలని మన రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని, అది సరైన పద్ధతి కాదని ఆర్యవైశ్య మహాసభ జిల్లా నాయకులు విషంశెట్టి సంతోష్ గుప్తా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆయన ఎంతో త్యాగం చేస్తే ఈ తెలుగు రాష్ట్రాలు ఉద్భవించాయని, గత ప్రభుత్వాలా పాలనలో ఏ రోజు ఇలాంటి సంఘటన జరగలేదని అన్నారు. ఈ ప్రభుత్వ పాలనలోనే ఇలాంటి వాదన వచ్చిందని, ఈ ఆలోచన ఎంతో బాధాకరం అని, ఈ ఆలోచన ఆ త్యాగమూర్తి పొట్టి శ్రీరాములుని అవమానపరిచినట్టు ఉందన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగానికి గుర్తుగా ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు చేసి చరిత్రను మార్చవద్దని అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు మార్చే ప్రయత్నం చేస్తే తెలుగు రాష్ట్ర ప్రజల ఆగ్రహం చూడవలసి ఉంటుందని తెలిపారు. ఈ ప్రయత్నాన్ని ఆపకపోతే ముందు ముందు చాలా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

## అడ్డగుట్టలో బస్తీ బాట కార్యక్రమం త్వరలో సమస్యలు పరిష్కరిస్తా...

సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్..



నగర నిజం, సికింద్రాబాద్, మార్చి 16:ప్రజా సమస్యల పరిష్కారానికే బస్తీబాట కార్యక్రమాన్ని చేపట్టినట్లు కంటేస్టేడ్ ఎమ్మెల్యే అదం సంతోష్ కుమార్ తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గము అడ్డగుట్ట డివిజన్ లో ఆదివారం బస్తీబాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరారు. తాగు నీరు సమస్య లేకుండా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. సి సెక్షన్ లోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ను స్థానిక నాయకలుతో కలసి పరిశీలించారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కోటి నలభై ఐదు లక్షలు కేటాయించింది, కాబట్టి త్వరగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకరవాలని మున్సిపల్ అధికారులను అదం సంతోష్ కుమార్ కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో అడ్డగుట్ట డివిజన్ ఇంచార్జ్ ఆదం భరత్ కుమార్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదం సృజన్ కుమార్, జిహెచ్ఎంసి అధికారులు,అమర్నాథ్ గౌడ్, తార్నాక డివిజన్ అధ్యక్షులు బ్రహ్మాజీ, బోయిన్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆమేర్,కేకేసి చైర్మన్ గంట రాజు సాగర్, అనంత కృష్ణరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొమ్మాటి శివకుమార్, జలంధర్ రెడ్డి, ప్రభాకర్, హరి, రమేష్, సురేష్, సంతోష్ యాదవ్, ప్రీతం, ఆంటోని, దొమ్మాటి నాగమణి, సేవాదల్ రామ్ లీలా, లక్ష్మీ యాదవ్, కొమరమ్మ, చంద్రకళ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశం మేరకు రేవల్లి మండలంలో వాడాల పర్వతాలు ఆధ్వరంలో నిరసన



వనపర్తి జిల్లా నగర నిజం మార్చి 16 : టిపిసిసి పిలుపు మేరకు ఎమ్మెల్యే ఆదేశం మేరకు వనపర్తి జిల్లా రేవల్లి మండలంలో అవమానపరిచినందుకు వనపర్తి జిల్లా రేవల్లి మండలంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆదివారం రోజున కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి ల దిష్టి బొమ్మ దగ్ధం చేసిన నిరసన తెలిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దళిత నాయకుల పట్ల మొన్న అసెంబ్లీలో స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిగారు ఏకవచంతో మాట్లాడిన సభ మర్యాదను మంటగలిపారుగతంలో లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమారి తెలంగాణ వచ్చి కెసిఆర్ ని అపాయింట్మెంట్ అడుగుతే ఇవ్వలేదు నేరెళ్ళకు వెళితే అరెస్టు చేశారు దళిత ముఖ్యమంత్రి ఇస్తానని మోసం చేశారు ఇలా అనేక రకాలుగా దళితులను మోసం చేశారు చట్టసభల్లో ప్రజాస్వామ్యానికి సభకు నాయకుడు ముఖ్యమంత్రి సభకు అధిపతి స్పీకర్ అటువంటి స్పీకర్ ని పట్టుకొని సభ మీ ఒక్కడిది కాదు అని మాట్లాడడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం గౌరవ స్పీకర్ గారు మీకు మళ్ళీ అవకాశం ఇచ్చి పొరపాటు అంటుంటే అవును మీది కాదు అని మాట్లాడుతూ కనీసం నన్ను సంప్రదించలేదు చెప్పుకోవడానికి అవకాశం కూడా ఇవ్వలేదు మాట్లాడుతున్నారు ఇవన్నీ గమనిస్తున్న బి ఆర్ ఎస్ నాయకత్వం కూడా జగదీశ్వర్ రెడ్డి చేసింది తప్పు స్పీకర్ గారిని సభలో ఇలా మాట్లాడడం మంచిది కాదని చెప్పడం లేదు దానికి నిన్న ధర్నాలు చేయడం నియోజకవర్గాల్లో ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన వాళ్ళే నిరసనలు తెలుపుతున్నారు ఇది హాస్యాస్పదం ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి కనీసం జ్ఞానం రావాలిసభలో ఏవిధంగా ఉండాలి సభ వేదిక పై ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా ఇలా చేస్తున్నారంటే ఇది ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్నారు ఇది ప్రజలు గమనించాలి సభకు కొన్ని సంప్రదాయాలు పద్ధతులు ఉంటాయి ఉదాహరణకు అబద్ధం అనడానికి కూడా వీలులేదు సత్యదూరం అనాలి శాసన సభలో కొన్ని అంశాలు ఉన్నప్పుడు సభ మీ ఒక్కడిదా అంటే ఆయన శాసన సభకు అధిపతి అందులోనె అర్థం ఉంది దళితుడు కాబట్టి ఆ విధంగా వ్యవహరించారని మాట్లాడుతున్నారుఇదే బి ఆర్ ఎస్ గతంలో శాసన మండలి చైర్మన్ మీద కాగితాలు పడేసారని ఇద్దరు సభ్యులను తొలగించారు భర్తరఫ్ చేశారు ప్రజాస్వామ్యంలో ఇది మర్చిపోయారా..?ఇటువంటి మాటలు వద్దు ఇటువంటి నిరసనలు బి ఆర్ ఎస్ కి మంచిది కాదు దళిత బిడ్డను అవమానపరిచినందుకు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి మరియు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి శాసనసభలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు మాటలు మాట్లాడాము అంటూ ఒప్పుకొని బేశరథ్గా క్షమాపణ చెప్పాలి క్షమాపణ చెప్పనిచో దళిత బిడ్డలు నిన్ను వదిలిపెట్టారు తస్మాత్ జాగ్రత్త .ఈ కార్యక్రమంలో వాడల పర్వతాలు రేవల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గారు జమ్మి మల్లేష్ రేవల్లి యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్ప రాజయ్య సుధాకర్ యాదవ్ కూర చందు మ్యాదరామోని బాలయ్యరాములు సుబ్బయ్య బాబు రమేష్ వెంకటస్వామి చాకలి వెంకటయ్య నాగశేషి షఫీ అజ్జిమ్ మహేష్ శివ మునిరాజ్ మల్లేష్ చంద్రయ్య చిన్నయ్య బాలస్వామి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# 1వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ "గ్యారాల శ్రీనివాస్ గౌడ్" ఆధ్వర్యంలో

## మతసామరస్యానికి ప్రతీకగా కుంట్లూరులో ఇఫ్తార్ విందు





పెద్ద అంబర్పేట్/ నగరనిజం: రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కుంట్లూరులో 1వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందును ఘనంగా నిర్వహించారు. మత సామరస్యానికి ప్రతీకగా, సామాజిక సమైక్యతకు నిదర్శనంగా ఈ విందును ఏర్పాటు చేసి, ముస్లిం సోదరులకు అభిమానం చాటారు. వివిధ రకాల రుచికరమైన వంటకాలను అందించి అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, పసుమాముల మాజీ సర్పంచ్ కొత్త జైపాల్ రెడ్డి, హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్, ఎస్సై లక్ష్మీ నారాయణ, మాజీ కోఆప్షన్ మెంబర్ శంకరయ్య హాజరై, ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మతసామరస్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని , ఇలాంటి కార్యాక్రమాలు సమాజంలో ప్రేమ, సౌహార్దాన్ని పెంపొందించడంలో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్యారాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, రమజాన్ పవిత్ర మాసంలో 30 రోజులపాటు కఠినమైన ఉపవాస దీక్షలు నిర్వహించడం గొప్ప సంప్రదాయమని, ముస్లిం సోదరులు చూపుతున్న అంకితభావం ప్రశంసనీయం అని కొనియాడారు. కుంట్లూరు, భూదాన్ కాలనీ, రాజీవ్ గృహకల్ప ప్రాంతాల ప్రజలు, ముస్లిం సోదరులు, చిన్నా పెద్ద తేడా లేకుండా భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుంట్లూరు ప్రజలు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని మత సామరస్యానికి మద్దతుగా నిలిచారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలోని విభిన్న వర్గాల మధ్య స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.





# వనపర్తి జిల్లాలోని చంద్రగడ్ కోట, దేవాలయనీ అభివృద్ధి చేసి చరిత్రను వెలికి తీసేందుకు చర్యలు తీసుకుంటామని

## రాష్ట్ర అబ్కారి, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు







వనపర్తి జిల్లా : నగర నిజం మార్చి 16 అమరచింత మండల పరిధిలోని చంద్రగడ్ గ్రామంలో ఉన్న చంద్రగడ్ కోటను మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ డి సి సి అధ్యక్షులు కె, ప్రశాంత్ కుమార్ రెడ్డి తో కలిసి మంత్రి సందర్శించారు. చంద్రగడ్ కోటపై ఉన్న రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు. మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని పురావస్తు శాఖ ద్వారా అధ్యయనం జరిపించి వనపర్తి జిల్లాలోని చంద్రగడ్ కోట, దేవాలయ ప్రాచుర్యాన్ని, చరిత్రను వెలికి తీసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. చంద్రగడ్ కోట వద్దా మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు రూ. 25 లక్షలు ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. కోట ఇప్పటికే చెక్కు చెదరకుండా కనిపిస్తోందని, ఇందుకు సంబంధించిన చరిత్రను పూర్తిస్థాయిలో పురావస్తు శాఖ ద్వారా వెలికి తీసిన అనంతరం మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ చరిత్రలోనే తొలిసారి చంద్రగడ్ కోటను సందర్శించి, శివుడిని దర్శించుకున్న మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు అని కొనియాడారు. చంద్రగడ్ కోట ప్రచుర్యాన్ని వెలికి తీయడమే కాకుండా, ఇక్కడ అభివృద్ధి చేయాలని మంత్రికి విన్నవించారు.

### ఆత్మకూర్ చర్ల పరమేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి

ఆత్మకూరు మండల కేంద్రంలోని చర్ల పరమేశ్వర స్వామి దేవాలయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరితో కలిసి దర్శించుకున్నారు. పరమేశ్వర స్వామి ఆలయంతో పాటు, చెరువు కట్టపై అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే మంత్రికి విన్నవించగా, ఆలయ అభివృద్ధికి ఏమేం కావాలో అన్నీ సమగ్రంగా ప్రతిపాదనలు పంపిస్తే వాటన్నిటిని నెరవేర్చి ఆలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆత్మకూరు సీఐ స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

# నాగోల్ రాక్ టౌన్ కాలనీలోని కిడ్జి స్కూల్‌లో ఘనంగా అన్యువల్ డే వేడుకలు










నాగోల్/నగర నిజం : మనసురాబాద్ పరిధి రాక్ టౌన్ కాలనీ లోని కిడ్జి స్కూల్ డైరెక్టర్లు కళ్యాణ్ చక్రవర్తి మోచర్ల, శిరీష మోచర్ల ఆధ్వర్యంలో అన్యువల్ డే వేడుకలుఆదివారం నాడు మన్సూరాబాద్ లోని జనప్రియ పార్కులో ఎంతో కనుల పండుగగా జరిగాయి. ఇందులో భాగంగా విద్యార్థులు తమ నృత్య ప్రదర్శనలతో, స్కిట్స్, కరాటే విన్యాసాలతో, క్లాసికల్ అండ్ వెస్ట్రన్ డాన్సులతో అందరిని అబ్బుర పరిచారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మోచర్ల మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా ఈ కిడ్జి స్కూల్ లో ఇదే విధంగా ఘనంగా అన్యువల్ డే వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సారి విద్యార్థులు ఎంతో ఉత్సవంగా ఈ అన్వల్ డే వేడుకల్లో పాల్గొన్నారని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. చదువుతోపాటు పిల్లలకు సాంస్కృతక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఇదే ఉత్సాహంతో ప్రతి సంవత్సరం అన్వల్ డే వేడుకలు ఇంతకంటే ఘనంగా నిర్వహిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం అన్యువల్ డే వేడుకల్లో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాణ్యమైన రుచులతోనే మనుగడ ప్రముఖ సినీ నటి అనన్య నాగల్ల



వనస్థలిపురం,చింతల్ / నగర నిజం : వనస్థలిపురం రాఘవేంద్ర మటం పక్కన, చింతల్ మెయిన్ రోడ్‌లోని, "స్వీట్ వన్ స్వీట్ హౌస్" ఘనంగా ప్రారంభమైంది. ఆదివారం నాడు సినీ నటి అనన్య నాగల్ల ముఖ్య అతిథిగా హాజరై, స్వీట్ హౌస్ ఎండి ఎన్. శంకర్ నారాయణ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "నాణ్యమైన, రుచికరమైన స్వీట్లు అందించగలిగినప్పుడే షాపు సుదీర్ఘంగా కొనసాగుతుంది" అని వ్యాఖ్యానించారు. కస్టమర్లకు రుచి, శుచితో కూడిన ఉత్తమ తీపి తినుబండారాలను అందించాల్సిన బాధ్యత షాపు నిర్వాహకులపై ఉందని ఆమె సూచించారు. స్వీట్ హౌస్ ఎండి ఎన్. శంకర్ నారాయణ మాట్లాడుతూ, "మా మొదటి బ్రాంచ్ వనస్థలిపురం రాఘవేంద్ర మటం పక్కన, చింతల్ ప్రధాన రహదారిలో రెండో బ్రాంచ్ ప్రారంభించామని" చెప్పారు. స్వీట్లు స్వయంగా తయారు చేసి, సుమారు 50 రకాల ప్రత్యేక రుచులతో వినియోగదారులకు అందుబాటులో ఉంచుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కేఎం. గౌరీశ్, వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి, బి.ఎన్. రెడ్డి డివిజన్ కార్పొరేటర్ లచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, బి.ఎన్. రెడ్డి డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ గద్దె విజయనేత, స్థానిక నాయకులు ఆర్. వాసు, భాను ప్రసాద్, జె. ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# రాయికోడ్ మసీదులో ఇఫ్తార్ విందు సామరస్యానికి ప్రతీక



సంగారెడ్డి జిల్లా, రాయికోడ్ మండలం/నగరనిజం : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం మైనార్టీల కోసం ప్రత్యేకంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఆదివారం రాయికోడ్ మసీదులో బాలమొల్ల తుకారం ఆధ్వర్యంలో ఈ విందు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా బాలమొల్ల తుకారం మాట్లాడుతూ, మతసామరస్యాన్ని ప్రోత్సహిస్తూ ప్రతి సంవత్సరం ఇఫ్తార్ విందును నిర్వహిస్తున్నామని తెలిపారు. మతాలకు అతీతంగా అందరూ ఒకే వేదికపై కలిసి భోజనం చేయడం సోదరభావానికి సంకేతమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని ప్రముఖులు, పెద్దలు, చిన్నలు, కార్యకర్తలు, బాలమొల్ల తుకారం అభిమానులు హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. మతపరమైన ఐక్యత, సమగ్ర సమాజ నిర్మాణానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.



NN NEWS
నగర నిజం

NN
NEWS
నగరనిజం